# పోలీసులకు బ్రీఫింగ్ టెస్ట్ : ఎస్పీ




2లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 27, జనవరి 2023 16 పేజీలు

# మువ్వన్నెల జెండా రెప రెపలు



జిల్లా కేంద్రాల్లో జెండా ఆవిష్కరించిన కలెక్టర్‌లు

పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఉత్తమ అధికారులకు అవార్డులు అందజేత



ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేళ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో పాటు, అన్ని కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ గల అధికారులకు అవార్డులు అందజేశారు. కలెక్టర్‌లు మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మాట్లాడారు.



వివరాలు లోపలి పేజీల్లో ..



"ఇప్పటికే పెరిగిన విద్యుత్ చార్జీలు పేదోడిని ఇబ్బందులకు గురి చేస్తుంటే దానికి తోడు ఏసీడీ పేరిట విద్యుత్ శాఖ అదనపు భారం మోపుతుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా వినియోగించిన బిల్లు కంటే అదనపు చార్జీలే ఎక్కువగా ఉంటున్నాయి. దీనికి తోడు ఏసీడీ చార్జీలు వేలల్లో రావడంతో వినియోగ దారులు అయోమయానికి గురవుతున్నారు. ఇదేమిటని అడిగితే.. ఏసీడీ బిల్లు కట్టాల్సిందేనని లేదంటే కరెంటు కట్ చేస్తామని విద్యుత్ సిబ్బంది బెదిరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ బిల్లుల.. భారం

ఏసీడీ పేరిట ట్రాన్స్‌కో వసూళ్లు

రెండు నెలల అడ్వాన్స్ పేరుతో బాదుడు

అడ్డగోలు చార్జీలతో లబోదిబోమంటున్న వినియోగదారులు



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

కొందరికి ఉచితంగా ఇచ్చిగృహవినియోగదారులకు వేలాదిరూపాయల బిల్లులు వేసి ఆ డబ్బులను ఇలా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఇష్టారాజ్యంగా బిల్లులు వేస్తే పేదోడి ఇంట్లో మళ్లీ బుడ్డిదీపం గతి పట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని ప్రజలు మండి పడుతున్నారు".. వేయడం వల్ల సాధారణ ప్రజలు ఆందోళనకు

## మాకు న్యాయం చేయండి ..

# మహాప్రభో..!

-ఆ భూమిని మేము కొనుగోలు చేశాం

-తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రైతు కుటుంబం ఆత్మహత్యాయత్నం



2 లో..

మోటకొండూరు ప్రభాతవార్త :

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకల్లో అందరూ నిమగ్నమై ఉన్నారు. ఇంతలో ఒక్కసారిగా ఒక కుటుంబం తమకు న్యాయం చేయండి అంటూ తమపై కిరోసిన్ పోసుకుని ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన మోటకొండూరులో గురువారం చోటుచేసుకుంది. గమనించిన పోలీసులు హుటాహుటిన వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. బాధితులు మాట్లాడుతూ.. 30 సంవత్సరాల క్రితం సాదా బైనామా ద్వారా భూమిని కొనుగోలు చేసి కబ్జాలో ఉంటూ సాగు చేసుకుని జీవిస్తున్న తమకు ధరణి పోర్టల్ పుణ్యమా అని మాకు పట్టా కాకపోవడంతో 30 సంవత్సరాల క్రితం భూమికి డబ్బులు తీసుకుని అమ్మి పోయిన వ్యక్తి మనుమరాలు

## మాకు న్యాయం చేయండి మహాప్రభో..!

(మొదటి పేజీ తరువాయి..)

భూమి తనదే అంటూ, తనే వారసురాలిగా రెవెన్యూ కార్యాలయంలో సర్టిఫికెట్ తీసుకుని పౌతి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రయత్నించగా తాము కొనుగోలు చేసిన భూమి తమకే దక్కాలని, రెవెన్యూ అధికారులు సహకరించాలని, స్థానికంగా లేనివారికి వారసుల సర్టిఫికెట్ ఇవ్వద్దని కోరుతూ రైతు కుటుంబం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. వివరాలలోకి వెలితే మోటకొండూర్ గ్రామానికి చెందిన భూమండ్ల వెంకటేష్ భువనగిరి రెవెన్యూ పరిధిలోని చీమలకొండూర్ శివారులోని సర్వే నెంబర్ 54/బిలో 2,26 గుంటల భూమిని నర్సంశెట్టి వెంకటస్వామి దగ్గర సుమారు 30 సంవత్సరాల క్రితం సాద బైనామాతో కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ధరణీ పోర్టల్‌లో కాస్తుకాలం లేకపోవడంతో 30 ఏండ్లుగా కాస్తు చేస్తూ జీవిస్తున్నప్పటికీ భూమిపై పట్టా పాసుబుక్కు రాకపోవడంతో వెంకటేష్ కుటుంబం చింతిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలికి చెందిన నాగరత్నమ్మ వెంకటస్వామి మనుమరాలునని వారసురాలుగా మోటకొండూర్ తహసీల్దార్ కార్యాలయం నుండి సర్టిఫికెట్ ఇవ్వడంతో అట్టి భూమిని పౌతి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రయత్నించగా పసిగట్టి వెంకటేష్ కుటుంబసభ్యులు శోభ, శ్రీకాంత్‌లు తమకు న్యాయం చేయాలని మోటకొండూర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా గణతంత్ర దినోత్సవ వేడుకల బందోబస్తుకు వచ్చిన పోలీసులు అడ్డుకుని నివారించారు.

**-తహసీల్దార్ వివరణ**

మోటకొండూర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో రైతుకుటుంబం ఆత్మహత్య చేసుకున్న విషయమై తహసీల్దార్ జ్యోతిని ప్రభాతవార్త వివరణ కోరగా వెంకటస్వామి కుటుంబం గతంలో మోటకొండూర్ మండల కేంద్రంలో జీవించారని, వారికి గతంలో డెత్ సర్టిఫికేట్ కూడా మోటకొండూర్ నుండి తీసుకున్నారని వాటి ఆధారంగా వారసుల సర్టిఫికేట్ ఇచ్చినట్లు తెలిపారు.

## విద్యుత్ బిల్లుల భారం

(మొదటి పేజీ తరువాయి..)

గురవుతున్నారు.నెలనెల రీడింగ్ తీసుకోవాల్సిన సిబ్బంది నెల దాటిన తరువాత రీడింగ్ తీయడంతో వినియోగదారుడిపై అదనపు చార్జీలు పడుతున్నాయి.ఇదిలా ఉండగా ప్రతినెల వచ్చే బిల్లుతో సంస్థ ఏసీడీ పేరుతో అదనపు బిల్లులు బాదుతున్నారు.ఏసీడీ అంటే ఏమిటీ ఇది ఎందుకు వేశారో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

విద్యుత్ వినియోగ దారులకు ఆ శాఖ విధించే అదనపు చార్జీలతో సతమతం అవుతున్నారు.ఏసీడీ పేరుతో అదనపు బిల్లులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అడ్డగోలు కరెంటు బిల్లులతో షాక్‌కు గురవుతున్నారు.జనవరిలో జారీ చేసిన బిల్లులు ఏసీడీ ద్యూ పేరుతో రూ.వేలలో బిల్లులు ఇప్పటికే ఫిక్స్‌డ్ చార్జీలు,కస్టమ్ చార్జీ,ఈడీ అదనపు చార్జీల పేరుతో బిల్లులు ఎడా పెడా బాదుతున్నారు.ఒక్కొక్క బిల్లుపై రూ.100 నుంచి రూ.150 వరకు అదనపు చార్జీలు వేస్తున్నారు.విద్యుత్ బిల్లులో ఏసీడీ అదనపు చార్జీలు వేస్తుండడంతో మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ లైన్‌మెన్‌లను,బిల్లింగ్ ఆపరేటర్లను స్థానిక ప్రజలు నిలదీస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

**5,100 విద్యుత్ కనెక్షన్‌లు..**

కరకగూడెం మండల పరిధిలో విద్యుత్ కనెక్షన్‌లు మొత్తం5,100 ఉన్నట్లు విద్యుత్‌శాఖ రికార్డులు చెబుతున్నాయి.ఇందులో గృహ విద్యుత్ సర్వీసులు 3,100 ఉండగా,వాణిజ్య సర్వీసులు 300 ఉన్నాయి.వ్యవసాయ సర్వీసులు 1,620 ఉన్నాయి.ఈ సర్వీసులన్నింటికీ 24 గంటలపాటు విద్యుత్ సరఫరా అవుతుంది.ఈ సర్వీసులున్న వారంతా వినియోగిస్తున్న యూనిట్ల మేరకు సుమారు రూ.12.లక్షల వరకు ఆదాయం విద్యుత్ శాఖకు సమకూరుతుంది.

**డిపాజిట్లు కింద ఏసీడీ చార్జీలు..**

ఏడాది కాలంలో వినియోగదారులు వాడుతున్న సరాసరి యూనిట్లను లెక్కించి రెండు నెలల బిల్లును డిపాజిట్ కింద అదనపువినియోగ ధారవత్ (అడిషనల్ కన్జమ్షన్ డిపాజిట్,ఏసీడీ)ను జనవరి బిల్లులో చూపించారు.దీనిని ఫిబ్రవరి బిల్లుతో పాటు కలిపి చెల్లించాల్సి ఉంటుంది.ఏసీడీ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి రెగ్యులరైజేషన్ నెంబర్ 6 ప్రకారం విధించారు.వినియోగ దారుడు తమ సర్వీసు తీసుకునే సమయంలో కిలోవాట్‌కు రూ.200ల చొప్పున సెక్యూరిటీ డిపాజిట్ చెలించాల్సి ఉంటుంది.తదుపరి వారు వాడుకునే యూనిట్ల ప్రకారం ఏసీడీని లెక్కిస్తారు.దీని నుంచి ఎస్‌డి మినహాయించి మిగిలిన మొత్తాన్ని వారి బిల్లులో ఏసీడీగా చూపిస్తారు.ఈ డిపాజిట్‌పై ఏడాదికి ఒకసారి రిజర్వ్ బ్యాంక్ రేట్ల ప్రకారం వడ్డీ లెక్కించి వినియోగ దారుల బిల్లులో జమ చేస్తారు.ఈ డిపాజిట్ సర్వీస్ రద్దు చేసుకున్నప్పుడు తిరిగి చెల్లిస్తారు.

**అవగాహన లేకుండానే అదనపు బాదుడు..**

నెలవారి వాడకాన్ని రూ.వందల్లో బిల్లు వస్తే ఏసీడీ పేరిట రూ.వేలల్లో వస్తున్నాయి.దీంతో కొత్త రకం చార్జీలు ఎందుకు చెల్లించాలని ప్రశ్నిస్తున్నారు.ఏసీడీ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు.ఉదాహారణకు మండలంలో అనేకమంది అద్దెకు ఉంటున్నారు.ఈ చెల్లింపులపై అద్దెదారులు యజమానుల మధ్య వివాదాలు సైతం తలెత్తుతున్నాయి.

**ఏసీడీ బిల్లు రూ.1818 పైన వచ్చింది**

నా పేరు మొహమ్మద్ రఫి కరకగూడెం మండలం.మాకు రెండు మీటర్లు ఉన్నాయి.ఏసీడీ పేరుతో ఒక మీటర్‌కు రూ.1818.రాగా,రెండోవ మీటర్‌కు 1550.అదనంగా వచ్చింది.ఇప్పటికే పెంచిన చార్జీలు చెల్లించడం ఇబ్బందిగా ఉంది.అసలు తమతో ఎలాంటి చర్చలు జరపకుండా ఇంత మొత్తంలో బిల్లులు వేయడం ఎంటి?..ఈ రకంగా కరెంటు బిల్లులు ప్రజలపై బలవంతంగా రుద్దడం సరైందికాదు,ప్రభుత్వం బిల్లులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి.

## పోలీసులకు బ్రీఫింగ్ టెస్ట్: ఎస్పీ రాజేంద్రప్రసాద్

పాలకవీడు, జనవరి 26 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులకు స్థానిక జేపీఎస్ ఫంక్షన్ హాల్‌లో బ్రీఫింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు, మతసామరస్యానికి అతీతంగా నిర్వహించుకునే జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులను ఆదేశించారు. దుకాణాల వద్ద వాహనాలు నిలపకుండా చూడాలన్నారు. అనుమతి లేకుండా జాతరలోకి ఎలాంటి వాహనాలను అనుమతించవద్దన్నారు. వాహనాలకు సుమారు 18 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

దేవరకొండ, జనవరి 26, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటితండా గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న రవీంద్రనాయక్ తండాలో రూ.5 లక్షలతో వేచదుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణంలో గ్రామాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షులు సిరిదాసు కృష్ణయ్య, పీఏసీఎస్ చైర్మన్ వల్లా ప్రవీణ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నేనావత్ గిమ్లా బల్యానాయక్, పాత్లవత్ పద్మదాసునాయక్, ఎనిమాల నిర్మల, నాగవరం ప్రభాకర్‌రావు, జెల్ల రేణుగౌడ్, బొడ్డుపల్లి కృష్ణ, నూతనగంటి గోపాల్, పంచాయితీ రాజ్, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా సహకార సంఘాలు

**- సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన సహకార సంఘ గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ గతప్రభుత్వ హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై పోయాయన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగు మందులు అందజేయడమే కాకుండా రైతులు తమపంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల బడ్జెట్‌తో గోదాంలు నిర్మించామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో సహకార సంఘాలు, రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. రైతులు సహకార సంఘాలు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ యరగాని గురవయ్య, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, యరగాని సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు,ప్రజాప్రతినిధులు,వ్యవసాయశాఖ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు తదితరులుపాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు ఫలితమే స్వాతంత్ర్యం

**- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:*



ఎందరో మహనీయుల త్యాగాలు ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, బ్రిటీష్ వారి నుంచి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పొంది, మనవైన నడకలు వేయడం మొదలు పెట్టేందుకు, పరిపాలించుకునేందుకు రాజ్యాంగాన్ని మనకు మనం సమర్పించు కున్నామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



అన్నారు. నూతన కలెక్టరేట్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. దేశభక్తులు ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో మన సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్న ఈ శుభతరుణంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి తెలియజేస్తుందన్నందుకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు. జిల్లాలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీ నుంచి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మొత్తం 7 లక్షల 90 వల మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, కంటి పరీక్షల్లో రీడింగ్ సమస్య ఉన్న వారికి వెంటనే కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దళితుల అభివృద్ధిపై చేపట్టినఆ దృుత పథకం దళితబంధు, దళితులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి, మరో పది మంది ఉపాధి కల్పించాలన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలు సాకారం చేరసేందుకు ప్రతీ నియోజకవర్గంలో వంద దళిత కుటుంబాలను ఎంపిక చేసి నూరుశాతం సబ్సిడీతో 10 లక్షలు అందిస్తున్నామన్నారు. యూనిట్ల ఎంపికలో లబ్దిదారులకు అవగాహన కల్పించేందుకు సెక్టార్ అధికారులను నియమించా మన్నారు. మన ఊరు మనబడి, సీతారామ ఎత్తిపోతల పతకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు, వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, మార్కెటింగ్, సహకార, విద్యుత్‌శాఖ, పరిశ్రమలశాఖ, మిషన్ భగీరథ, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆసరా పింఛన్లు, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ , కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ తదితర పథకాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య. ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

**కట్టంగూర్, జనవరి 26 (ప్రభాతవార్త)**

నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించనున్నట్లు టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు గురువారం తెలిపారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తొలుత మండలంలోని పిట్టంపల్లిలోని సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అనంతరం భాస్కర్లబావి నూతన గ్రామపంచాయతీలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ని కోరారు పిలుపునిచ్చారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెన్‌పహాడ్, జనవరి 26, (ప్రభాతవార్త):**



గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ సంస్థలలో పాఠశాలలో జాతీయ జెండాను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాశీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్, ఏవో కృష్ణ సందీప్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తూముల శ్వేత సురేష్‌రావు, మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం అజయ్, నాయక్ ఏపీజీబీ బ్యాంకు వద్ద మేనేజర్ వెంకటేశ్వర్‌రావు, ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమన్న, గ్రంథాలయంలో దారా శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి, పశువైద్యశాలలో డాక్టర్ శ్రీజ, కేజీబీవీలో ఎస్‌ఓ ఆసియా జె. బిన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకన్న, పీఎస్‌లో వీరేందర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. వీటితో పాటు ఆ గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కమిటీ సభ్యులు తూముల ఇంద్రసేనారావు, ఆర్. లక్ష్మీకాంతారావు, అధికారులు ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ గూడపూరి రవి, ఒగ్గు గోపి, దాసరి శ్రీనివాస్, గ్రామపంచాయితీ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు సుధా, రంగినేని లక్ష్మీకాంతారావు, లక్ష్మణ్, సైదులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రదానోత్సవం

**ఆత్మకూర్ఎస్, జనవరి 26, (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా జీజేఆర్ కప్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులను గురువారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్లచంద్రారెడ్డి బహుమతులు ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేరుతో నిర్వహించిన టోర్నీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేశారని క్రీడల పట్ల క్రీడాకారులు మంచి ఆసక్తిని కనపరినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కసగాని బ్రహ్మంగౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ పొన్నం శ్రీనివాస్, 1వ వార్డు మెంబర్ ఆవుల సింహాద్రి, పాఠశాల ప్రిన్సిపల్ శంకర్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలి

**మునుగోడు, జనవరి 26 (ప్రభాతవార్త)**



రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు నెల్లికంటి సత్యం, బంద శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ట్రాక్టర్ వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులకు, వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు, చేతివృత్తిదారులకు నెలకు రూ. 5 వేలు పెన్షన్ నిర్ణయించి అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును రైతులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టారని తక్షణమే బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ పంటల ధరల ప్రకారం పెట్టుబడిలో 80 శాతం కూడా రైతులకు దిగుబడి రాక రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, చేతి వృత్తుల వారు అమరులైన రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గురిజా రామచంద్రం, మండడి నర్సింహారెడ్డి, బొల్గూరి నర్సింహ, బండమీది యాదయ్య, మందుల పాండు, అచ్చనగోని గాలయ్య, చాపల శ్రీను, లాలు, నాంపల్లి చంద్రమౌళి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, భరత్, సాగర్ల మల్లేష్, వేముల లింగస్వామి, యాద యాదయ్య, యాసరాని శ్రీను, ఏర్పుల యాదయ్య, జెర్రిపోతుల ధనంజయ, వరికుప్పల ముత్యాలు, ఉప్పునూతల వెంకటయ్య, కొట్టం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తుంగతుర్తి, జనవరి 26, (ప్రభాతవార్త):**



మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి సురేష్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భీంసింగ్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మమత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ జగ్గునాయక్, పంచాయితీరాజ్ శాఖ కార్యాలయంలో డీఈఈ ప్రభాకర్, విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి లింగయ్య, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ సత్యనారాయణ, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ శ్రీజ, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సీఐ బాలాజీ నాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యాకయ్య, సంధ్యారాణి, డీజీఆర్ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రామ్మూర్తి, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గుడిపాటి సైదులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డానియల్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బందారు వినయ్, మహిళా సంఘం కార్యాలయంలో ఏపీఎం నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య యోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు.

## దేవరకొండలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**దేవరకొండ, జనవరి 26, (ప్రభాతవార్త):**



భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేవరకొండ మున్సిపాలిటీతో పాటు, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వం కార్యాలయాలు, విద్యాసంస్థలలో జాతీయ జెండాను గురువారం ఆవిష్కరించారు. ఆర్డీఓ కార్యాలయం, మున్సిపాలిటి కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం, గ్రామపంచాయితీలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలలు, వివిధ సంగాల కార్యాలయాలతో పాటు వాడవాడన తివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు చేసిన సేవలు స్మరించుకున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**పెన్‌పహాడ్, జనవరి 26, (ప్రభాతవార్త):**



బీజేపీ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెన్ను రమణారెడ్డి, బీజేపీ నాయకులు రాపర్తి వెంకన్న, రంగినేని విజయ్‌కుమార్, గుడపూరి శ్రీనివాస్, చామకూరి వెంకటేష్, ఆరే ప్రభాకర్, బాదే ఈశ్వరయ్య, వెంకటరెడ్డి, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

**నూతనకల్, జనవరి 26, (ప్రభాతవార్త):**

ఎడవెల్లి గ్రామానికి చెందిన బయ్యా గురవయ్య ఇటీవల మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం కింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గాజుల తిరుమల్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొచ్చర్ల బాబు, బొడ్డు వెంకన్న, భయ్యా లింగయ్య, గాజుల ఉపేందర్, దాసరి బాబురావు, భయ్యా మధు, జటంగి కృష్ణ, చిన్న వెంకన్న, ముత్తయ్య, లింగయ్య, మల్లయ్య, రాహుల్, మల్లయ్య, సంకిపంచి తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



అడ్డగూడూరు మండల కేంద్రంలో భారతదేశ గణతంత్రదినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. భారతదేశం సర్వసత్తాక సార్వభౌమాధికారాన్నికలిగి గణ తంత్ర రాజ్యాంగాన్ని అమల్లోకి 1956 జనవరి 26న తీసుకురావడం జరిగిందని, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని సూచించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాటే దిశగా యువత ముందుండాలని దేశ భద్రత పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని భారత స్వతంత్ర సమర యోధులను అమర వీరులను వారందించిన సేవలను నేటి భవిష్యత్ తరాలకు అందించాలని ఉపన్యాసకులు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో దశరథ నాయక్, పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు ఉదయ్ కిరణ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.ప్రవీన్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఘనంగాగణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీస జ్యోతి అయోధ్య, పీఏస్సీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీమార్కెట్ చైర్మన్ మహేందర్‌నాథ్, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## హ్యాచరీస్ కంపెనీ కార్మికుల నిరసన

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన గ్రామపరిధిలోని డైమంగ్ హ్యాచరీస్ కంపెనీ కార్మికులు జీతాలు చెల్లించడం లేదని గురువారం కంపెనీ ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. డైమండ్ కంపెనీహ్యాచరీస్ ఎం.డీ.శోభారాణి కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు అడగడంతో ఎం.డీ. శోభారాణి కార్మికులపై దురుసుగా మాట్లాడడంతో కార్మికులు కంపెనీ ఎదుట నిరసన వ్యక్తం చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రంగారెడ్డి, వెంకటరెడ్డి, బీరయ్య, చంద్రయ్య, నాగరాజు, అరుణ, నర్సమ్మ, తదితరులు పాల్గొని తమ ఆందోళనను నిర్వహించారు.

## ఘనంగా దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు మహోత్సవం

కోదాడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త

లింగమంతుల స్వామి దేవతామూర్తుల విగ్రహా ప్రతిష్టా మహోత్సవ ఊరేగింపు గురువారం పట్టణంలో కన్నులపండుగగా నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయం నుండి మేళతాళాలతో కోలాటాలు, బేరిల చప్పుళ్లతో నిర్వహించిన ఊరేగింపును ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో లింగమంతులస్వామి జాతరను ఘనంగా నిర్వహిస్తున్నాయమని ఆయన తెలిపారు. యాదవ సంస్కృతి, సంప్రదాయాలతో ఊరేగింపు నిర్వహించారు. లింగమంతుల స్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపల్ మండలంలోని పలు గ్రామాలలో 74వ గణతంత్ర దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మోత్కూరు మార్కెట్ కార్యాలయం ఎదుట మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మోత్కురు పురపాలక సంఘం కమీషనర్ సీ.శ్రీకాంత్, తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ ఎస్కె అహ్మద్, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, మోత్కూరు ఎస్సై జానకిరాంరెడ్డి, పీఏసీఎస్ కార్యదర్శి లక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జోష్నా, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్రగౌడ్, పట్టణ బీజేపీ అధ్యక్షులు బయనిరాజు, జిల్లా నాయకులు గౌరీ శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకన్న, పట్టణ కార్యదర్శి పులకరపు మల్లేశం, సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, బొల్లు



యాదగిరి, ఆరాధ్యఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంతరాజు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెంకటాచారి, గౌడ సంఘం అధ్యక్షులు బీ.సత్తయ్య, టైలర్స్ యూనియన్ జిల్లా నాయకులు రవీందర్, పలు గ్రామాల సర్పంచ్‌లు కార్యదర్శులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోదాడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయ ంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ నెల 30న భారత్ జోడో యాత్ర ముగింపు అనంతరం హాత్ సే హాత్ జోడో యాత్రతో ప్రతి గడప గడపకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్‌లు రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందన్నారు. ఈ సందర్భంగా హాత్ సే హాత్ జోడో యాత్ర డోర్ స్టిక్కర్లు, కరపత్రాలను



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, రమా నిరంజన్‌రెడ్డి, కర్రి సుబ్బారావు, చింతలపాటి శ్రీనివాసరావు, పిడతల శ్రీను, బాగ్దాద్, పాలూరి సత్యనారాయణ, బాల్‌రెడ్డి, కాంపాటి శ్రీను, ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి బసవయ్య, సైదిబాబు, కుడుముల లక్ష్మీనారాయణన, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. స్థానికంగా గురువారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వల వైఫల్యాలను తెలియజేసేందుకు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. కాంగ్రెస్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. జరగబోయే ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, బోళ్ల నర్సిరెడ్డి, మహేందర్, పల్లపు శ్రీను, నాగరాజు, గోవర్ధన్, రియాజ్, గోపాల్, సురేష్, కత్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి రూ. 10 వేలు విలువ చేసే పుస్తకాల బహుకరణ

నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోని పుస్తక నిధికి దాతలు ముందుకు వచ్చి రూ. 10 వేలు విలువ చేసే పుస్తకాలను గురువారం బహుకరించారు. గురుకుల విద్యాలయాల సంస్థ నల్లగొండ జిల్లా సమన్వయ అధికారిణి హెచ్. అరుణకుమారి 20 కథల పుస్తకాలు, పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి 60 అంబేద్కర్‌కు సంబంధించిన, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎ. రేణుక డిపార్టుమెంటల్ పరీక్షలకు సంబంధించి ఐదు పుస్తకాలను బహుకరించారు. 85 పుస్తకాలను లైబ్రేరియన్ సిహెచ్. నాగరాజుకు అందజేశారు. విద్యార్థులు ఈ పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ బి. రవికృష్ణ, లెక్చరర్ ఎ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త

నడిగూడెం తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య ఉత్తమ అవార్డును గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలకు ఫలితంగానే అవార్డు లభించిందని వారు అన్నారు. మరిన్ని అవార్డులను అందుకోవాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, ఎస్ఐ ఏడుకొండలు, పిఎసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్, కొరట్ల శ్రీనివాస్, బెల్లంకొండ సత్యనారాయణ, కోటిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేసులకు బెదిరేది భయపడేది లేదు

**కోదాడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త**



అధికారం అడ్డం పెట్టుకుని బిఎస్పీ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకట్రాంపురం డంపింగ్ యార్డుతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సమస్యను పరిష్కరించమని ప్రశ్నిస్తే ప్రజలకు ఓపికగా జవాబు చెప్పాల్సిన భాద్యత కలిగిన ఎమ్మెల్యే అసభ్య పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో పెట్టానని, దీనికి తాను ఏదో నేరం చేసినట్లు పలు సెక్షన్ల కింద కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయించారని తెలిపారు. తాను ఎమ్మెల్యేపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని, అయినప్పటికీ పోలీసులను అడ్డం పెట్టుకుని తనతో పాటు బిఎస్పీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. కేవలం పదవి కోసమే రాజకీయాలకు వచ్చి పార్టీలు మారి టిడిపి నుండి టిక్కెట్ పొందే అవకాశం లేకపోవడంతో ఏడ్చి సానుభూతితో బీసీలు ఏకమై గెలిపిస్తే ప్రజల పట్ల దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గంజాయి, మట్టి టోకెన్లు, పిడిఎస్ బియ్యం దందాల సూత్రధారులు ఎవరని ఆయన ప్రశ్నించారు. బిఎస్పీ పక్షాన అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డు కుంటామన్నారు. ఈ సమావేశంలో కందుకూరి ఉపేందర్, ఎర్రమళ్ల నాగమణి, కొండా భీమయ్యగౌడ్, సాలె రామారావు, చింతల రమేష్, కంభంపాటి శ్రవణ్‌కుమార్, పాతకొట్ల శ్రీనివాస్, కతిత్త నాగరాజు, వెంపటి నాగమణి, చింతయ్య పాల్గొన్నారు.

# దుస్తుల పంపిణీ

**అనంతగిరి, జనవరి 26 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పాలారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రామకోటయ్య ఆధ్వర్యంలో గురువారం గ్రామంలోని వృద్దులకు మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు పద్మావతిరెడ్డి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి పరశురాం, కాశీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మునగాల, జనవరి 26 ప్రభాతవార్త**



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. వివిధ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. వివిధ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సిఐ ఆంజనేయులు, ఎస్ఐ లోకేష్, ఎంఇవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిశ్వరి, కెజిబివి ప్రత్యేక అధికారి సునీత, సొసైటీ సిఇవో బసవయ్య, వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాచీలను ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

# బాణాల వెంకటరెడ్డి ఆశయసాధనకై కృషి చేస్తాం

**కోదాడ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త**



బాణాల వెంకటరెడ్డి ఆశయసాధనకై బివిఆర్ ఫౌండేషన్ పేరిట పేదల కొరకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు బివిఆర్ ఫౌండేషన్, వాగ్దేవి విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఫౌండేషన్ స్థాపించిన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పేదలకు అన్నదానంతో పాటు డిగ్రీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 10 జీపీఏ సాధించిన కొండా ప్రసన్న, కాకర్ల ప్రత్యూషలకు ఉన్నత చదువులకై నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న విద్యార్థులకు ఫౌండేషన్ పేరిట తాము చేయూతను అందిస్తామన్నారు. బాణాల వెంకటరెడ్డి ఆశయసాధనకే ధ్యేయంగా ఇకపై ఫౌండేషన్ పేరిట సేవలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సిరికొండ శ్రీనివాస్, మండ మధు, ఇంచార్జి శివశంకర్, లక్ష్మయ్య, సైదులు, కాశయ్య, సాజిత్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త**



మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయితీ కార్యాలయాల ముందు అధికారులు, పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంఈవో సలీం షరీఫ్, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురు కుల పాఠశాల ప్రిన్సిపాల్స్ ఎం. సోమయ్య, సిహెచ్. ధనవిజయలక్ష్మి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ట్రాన్స్‌కో ఏఈ సైదా, సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, కనకమ్మ, పశు వైద్యాధికారి అఖిల, గ్రంధాలయ అధికారి సర్వయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పల్లపు శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శులు, ప్రధానో పాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, ఎంపీవో లింగారెడ్డి, ఏపీవో నగేష్, సర్పంచ్‌లు వెంకటనర్సయ్య, వీరస్వామి, హనుమయ్య, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల చెల్లింపుకు డిమాండ్

**నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీల బకాయిపడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముల్కలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వ నమోదు సందర్భంగా ఆయన మాట్లాడారు. పనులు చేసి ఆరు మాసాలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమనా న్నరు. ఉపాధి హామీ చట్టం ప్రకారం చేసిన పనులకు వారం రోజుల్లో వేతనాలను చెల్లించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ నిరీ ర్వ్యం కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జానయ్య, పఠాన్ జానీ, రాపోలు సూర్యనారాయణ, సయ్యద్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, వెంకన్న, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



# చదువుకున్న మహిళను వివోఏగా నియమించాలి

**అనంతగిరి, జనవరి 26 ప్రభాతవార్త**

కనీసం డిగ్రీ విద్యార్హత కలిగిన మహిళను వివోఏగా నియమించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొర్రా నవీన్ అధికారులను కోరారు. విద్యార్హత లేని మహిళను వివోఏగా నియమించడం వలన వారి స్థానంలో భర్తలు చలామణి అవుతూ అనేక రకాలైన సమస్యలను సృష్టిస్తున్నారనని ఇంతకు ముందు జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కనీసం డిగ్రీ చదివిన మహిళను నియమించాలన్నారు. మారుతున్న కాలంలో కంప్యూటర్, ఆన్‌లైన్ సిస్టమ్‌ను అమలుపరుస్తున్నందున బ్యాంకులలో జమ చిట్టీలు రాయడం వంటివి ఉండడం వలన అర్హత కలిగిన మహిళను నియమించాలన్నారు.

# మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అనంతగిరి, జనవరి 26 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. వివిధ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపిడివో విజయ, ఎంఇవో సలీం షరీఫ్, వైద్యాధికారులు రంజిత్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, వ్యవసాయాధికారి అందె సతీష్‌లు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసి కొణతం ఉమ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు కొండపల్లి వాసు, గింజుపల్లి రమేష్, గ్రామపంచాయితీల కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**కోదాడ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త**



క్రీడలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ అన్నారు. గురువారం పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా న్యాయవాదులుకు, కోర్టు సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ప్రధాన కార్యదర్శి సిలివేరు వెంకటేశ్వర్లు, కోశాధికారి పాష, ఉపాధ్యక్షులు షేక్ రహీమ్, క్రీడా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మర్రిగూడ, జనవరి 26 (ప్రభాతవార్త)**



మండల వ్యాప్తంగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్కిల్ కార్యాలయంలో సిఐ విశలరెడ్డి, ఎస్‌ఐ సైదబాబు, ఎంఇవో గురవారావు, ఏవో స్పందన, పలు వురు అధికారులు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, డిటి తారకరామన్, ఎంపివో ఝాన్సీ, సర్పంచ్‌లు నల్ల యాదయ్యగౌడ్, పాక నగేష్, సబిత యాదగిరిరెడ్డి, సుధాకర్‌నాయక్, నూన్సా వత్ సక్కుభాయి భిక్షానాయక్, మాదం శాంతమ్మ వెంకటయ్య, అనసూర్య అంజయ్య, జంగయ్య, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నర్సమ్మ మాధవరెడ్డి, స్వాతి నవీన్‌రెడ్డి, ఎంపిటిసిలు దంటు జ్యోతి జగదీశ్వర్, వర్రప్రసాద్‌గౌడ్, విష్ణు, గోపాల్, ఊరిపక్క సరిత నాగేష్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు యాసా అమరేందర్‌రెడ్డి, చెరుకు శ్రీరాములుగౌడ్, పగడాల అంజి, మాసా బాలరాజు, శ్రీనివాస్, కొడాలి వెంకటరెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్గా అభివృద్ధికి కృషి చేస్తా: జడ్పీ చైర్మన్

**పాలకవీడు, జనవరి 26 (ప్రభాతవార్త)**



జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక అన్నారు. గురువారం జాన్‌పహాడ్ దర్గాను దర్శించుకున్న అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఉర్సు ఉత్సవ ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ దర్గా అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందించారు. దానికి ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాలకవీడు, జనవరి 26 (ప్రభాతవార్త)**

మండల వ్యాప్తంగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. తహసీల్దార్, ఎంపిడివో , ఎస్‌ఐ సైదులు, ఎఓ దీపికలు తమ తమ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి భూక్యా గోపాల్, జడ్పీటీసీ మాళోతు బుజ్జి మోతీలాల్‌నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత భారత రాజ్యాంగానిది

**మునుగోడు, జనవరి 26 (ప్రభాతవార్త)**

దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత భారత రాజ్యాంగానిదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చలమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేకమైన జాతులు, మతాలు కలిసి ఒకటిగా జీవించే మానవ సమూహాల కోసమే వ్రాయబడిన రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చిన రోజు అని తెలిపారు. అప్పటి నుండి జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యానికి కృషి చేసిన అమరవీరుల త్యాగఫలం కొనియాడుతూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లామని, ప్రజా స్వామ్య వ్యవస్థకు పునాది అయిన భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భీమన పల్లి సైదులు, మేకల మల్లయ్య, బాతరాజు నరసింహ, చలమల అభిమాన సంఘం అధ్యక్షుడు మేక ప్రదీప్‌రెడ్డి, సురిగి నరసింహ, చంద్రారెడ్డి, ముచ్చ పోతుల నరసింహ, మారగోని అంజయ్య, జాల నరసింహ, రుద్రయ్య, మహేష్, ఆరేళ్ల సైదులు, నిమ్మల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**నాంపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త)**



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంధ సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ ఎల్‌బి శాస్త్రి, ఎస్‌ఐ నాగరాజు, ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డిలు తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద గాలెంక గురునాథం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పానుగంటి వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ప్రభుత్వ వైద్యాధికారి మహ్మద్ ఇక్బాల్, పలువురు ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, కుంభం జయవర్ధన్‌రెడ్డి, నరేష్, జయమ్మ, నవీన్, జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో శేషుకుమార్, పెద్దిరెడ్డి అనంతరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శాలిగౌరారం, జనవరి 26 (ప్రభాతవార్త)**



మండల వ్యాప్తంగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, ఎస్‌ఐ సతీష్, డాక్టర్ వెంకన్న, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, పలువురు అధికారులు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నిడమనూరు, జనవరి 26 (ప్రభాతవార్త)**



మండల వ్యాప్తంగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపిడివో ప్రమోద్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వేణుకుమార్, ఎస్‌ఐ శోభన్‌బాబు, జడ్జి స్వప్న, పలువురు అధికారులు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**నిడమనూరు, జనవరి 26 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని బొక్కమంతలపాడు గ్రామంలో గురువారం నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా గురువారం నాగార్జునసాగర్ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి మువ్వా అరుణ్‌కుమార్ పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పంటలు, సుఖసంతోషాలతో రైతులంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుతూరి నర్సింహారెడ్డి, మంద తిరుపతయ్య, జిల్లపల్లి ఉపేందర్, కంచర్ల వెంకన్న, కర్న రమణారెడ్డి, వేముల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కృషి ఫలితమే నేటి స్వేచ్ఛా ఫలాలు

**కోదాడ టౌన్, జనవరి 26 (ప్రభాతవార్త)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి ఫలితమే దేశ ప్రజలకు నేటి స్వేచ్ఛా ఫలాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్, పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌నాయుడు, కొలివలం శ్రీను, శ్రీకాంత్, కత్తిమల వెంకన్న, హరీష్, తోట కమలాకర్, గోపాలస్వామి, వెంకటేష్‌బాబు, కోటి, రమేష్, ఆంతోని, సంగీతరావు, గోపి, మహేష్, గోపి, కిరణ్, చంటి, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**మునగాల, జనవరి 26 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలో సాగర్ ఎడమ కాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద ప్రమాదవశాత్తు అదృశ్యమైన వ్యక్తి గురువారం పాలేరు రిజర్వాయర్‌లో మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలమర్రి గ్రామానికి చెందిన బాషపంగు ప్రణయ్‌కుమార్(18) మానసిక పరిస్థితి సక్రమంగా లేక ఇంటి నుండి బయటకు వెళ్లినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ప్రణయ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా గురువారం పాలేరు వద్ద మృతదేహం లభించినట్లు తెలిపారు.



మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లోకేష్ తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**అడదేవులపల్లి ,26జనవరి,ప్రభాతవార్త:**

మండలంలోని జ్కీరకుంట తండా గ్రామ పంచాయితీలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుర్ర పకీర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హుస్సేన్, ప్రధానోపాద్యాయులు పసుల కాసీ యాదవ్, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బంగారుకుంట తండాలో :**

మండలంలోని బంగారు కుంట తండాలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కుర్ర సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, ఎంపిటిసి కాంతికృష్ణకాంత్, పంచాయితీ కార్యదర్శి నరేష్, టీచర్ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ హరి, రవి, రాజు, మోతీలాల్,తదితరులు పాల్గొన్నారు.

**అడవిదేవులపల్లి లో:**



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి బాలాజి బాలాజి నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎమ్మార్వో రఘు, పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ జిలాని, జెడ్పి పాఠశాల, గ్రామ పంచాయితి కార్యాలయంలో సర్పంచ్ కొత్త మర్రెడ్డి,ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఉపేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపిపి కూరాకుల మల్లేశ్వరి గోపినాథ్, మాజి ఎంపిపి మంగ్మమ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య, ఎంపిడివో మసూద్ షరీఫ్, హెచ్ అబ్బాస్ అలీ, ఆర్ఐ రమాకృష్ణ, కోటేశ్వరి, కానిస్టేబల్ కిషన్ నాయక్, ప్రసాద్, సర్పంచ్ కుర్ర పకీర, విద్యాకమిటి చైర్మన్ పసుపులేటి శ్రీను, ఉప సర్పంచ్ కేశబోయిన కొండల్ , తదితరులు పాల్గొన్నారు. .

## టిఎన్జివోస్లో కెమిస్ట్ డ్రగిస్టు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

**నల్లగొండ కల్చరల్,26జనవరి,ప్రభాతవార్త:**



టిఎన్జివోస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రవణ్కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కంచనపల్లి కిరణ్ కుమార్, నాయకులు మామిడాల రమేష్, యూనియన్ ఉపాధ్యక్షులు శేఖర్రెడ్డి, రాజు, పట్టణాధ్యక్షులు ఆకునూరు లక్ష్మయ్య,ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరాచారి, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

**కొండమల్లేపల్లి,26జనవరి,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని హైద్రాబాద్రోడ్లో గల మల్లెల్ల గట్టు సమీపంలో పోలీస్స్టేషన్ ఏర్పాటుకు 107సర్వే నెంబర్ గల భూమిని అప్పగించినట్లు తహసీల్దార్ మహేందర్ రెడ్డి తెలిపారు. అట్టి భూమిని గురువారం దేవరకొండ డిఎస్పీ నాగరేశ్వర్రావు పరిశీలించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 107సర్వే నెంబర్లో 12ఎకరాల 16గుంటల భూమి ఉందని, దీనిని నాయీబ్రాహ్మణులకు కేటాయించగా 10సంవత్సరాలకు పైగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్కు కేటాయించినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


**కేతేపల్లి ,26జనవరి,ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మన కార్యాలయం, మన అందరి కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీదర్రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజా సమస్యలు నేరుగా ప్రజలే నేరుగా ఈ కార్యాలయం దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి దంపతులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు రమావత్ జగన్నాయక్ రాణి రాజునాయక్, జిగాటి సుమలత,బాస్కర్,కాంగ్రెస్ నాయకులు పెద్దిశెట్టి సుదాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**నల్లగొండఅర్బన్,26జనవరి,ప్రభాతవార్త:**



ఎంపి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ కార్యదర్శి గుమ్మల మోహన్రెడ్డి జాతీయ జెండానను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని,ఆ తరువాత భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత గణతంత్ర దినోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎంపి క్యాంపు కార్యాలయంలో:**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు.నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శంకర్నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజనిఅన్నారు.నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, ఓబిసి సెల్ అధ్యక్షుడు జిల్లపల్లి రమేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, సర్పంచులు , ఎంపిటిసిలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నాగార్జునసాగర్, జనవరి 26 ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ఉదయం 8గంటలకు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగార్జుసాగర్లోని మున్సిపల్ కారా ్యలయంలో రవీందర్రెడ్డి, స్థానిక పోలీస్స్టేషన్లో సిఐ నాగరాజు, ప్రభుత్వ కమలానెహ్రూ ఆసుపత్రిలో భాను ప్రసాద్, బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రజనీకాంత్, మోడల్ హైస్కూల్ శేషు జెండాను ఎగురవేశారు. రాజ్యంగం ఆమోదించిన ఈరోజు ఎంతో అమోఘమైందని దాని ద్వారా సామాన్యులకు హక్కులు సంప్రదించాయని వారన్నారు.

## సిద్దార్థ కళాశాలలో గణతంత్ర దినోత్సవం

**నల్లగొండ అర్బన్ ,26జనవరి,ప్రభాతవార్త:**

పట్టణంలోని సిద్దార్థ డిగ్రి , పిజి కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి , జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినూత్న జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ, అకాడమిక్ డైరెక్టర్లు రమేష్, నగేష్, సిద్దార్థ కళాశాల సిబ్బంది యాదగిరి, జుబేర్,కృష్ణ, ఖాన్, శేఖర్ ,నరేష్ , రమేష్, శ్రావణి, రమ్య,తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ డ్రగిస్టు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

**నల్లగొండ కల్చరల్,26జనవరి,ప్రభాతవార్త:**



పట్టణంలోని కెమిస్ట్ అండ్ డ్రగిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్రం దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కెమిస్ట్ జివిఆర్ఆర్ ప్రసాద్,పి. శ్రీనివాస్ను ఘనంగా సన్మానించారు.అనారోగ్యంతో చనిపోయిన రిక్షా కార్మికుడికి పట్టణ హోల్సేల్ అధ్యక్షుడు మృతిడి కుటుంబ సభ్యులకు 1,13,500 రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిరిప్రోలు వెంకటపతి, కార్యదర్శి చిఉలకూరి పరమాత్మ, పట్టణ అధ్యక్షులు పి.రఘుపతి, కార్యదర్శిధ లక్ష్మినారాయణ,కోశాధికారి శ్రీనివాస్, చిలుకూరి పవన్ కమార్,గండూరి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు. .

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కేతేపల్లి ,26జనవరి,ప్రభాతవార్త:**



మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సేపూరి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దళితమోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, పార్టీ నాయకులు రావుల వెంకన్న,గంజి తులసీదాస్, కూరెళ్ల వెంకటేశ్వర్లు, పిట్టల వెంకట్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జటంగి సైదులు, యువమోర్చా అధ్యక్షులు లింగాల నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కేతేపల్లి ,26జనవరి,ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామంలో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## 1వ తేదీన వీరబ్రహ్మేంద్రస్వామి 18వ వార్షిక కళ్యాణమహోత్సవం

*హాలియా, ప్రభాతవార్త జనవరి 26:*

హాలియా మున్సిపాలిటీలోని సాగర్ ఎడమ కాల్వ పక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ గోవిందమాంబదేవి సమేత శ్రీమద్విరాట్ పోతులూరి శివవీర బ్రహ్మేంద్రస్వామి 18వ వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని ఫిబ్రవరి 1వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గురువారం ఆలయంలో వార్షిక కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 31వ తేదీన సాయంత్రం మంగలతోరణం, గణపతి పూజ, పుణ్యావాహచనం, కంకణాధారణ, అంకురారోహణ, మంత్ర పుష్పం, తీర్థప్రసాదాలు, ఫిబ్రవరి 1వ తేదీన తెల్లవారుజామున సుప్రభాత సేవ, గణపతి పూజ, మూల విరాటులకు పంచసూక్త పారాయణంతో పంచామృతాభిషక్రాలు, విష్ణు సహస్రనామ పారాయణం, కళ్యాణ మూర్తులకు అభిషేకం, బిందె తీర్థం, ఎదురుకోళ్ల అనంతరం అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సాయంత్రం హాలియా పురవీధుల్లో కోలాటాల నడుమ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చెన్నోజి మోహనాచారి, నారోజు సత్తయ్యచారి, కలకుంట్ల కోటాచారి, మేలోజి సత్యనారాయణ, మునగాల శ్రీనివాసచారి, బొడ్డుపల్లి శంకరాచారి,సోనగంటి రవీంద్రచారి, సోనగంటి సాగారాచరాఇ, మేలోజు శ్రీనివాసఖచారి, కటకం శంభయ్యచారి తదితరులు పాల్గొన్నారు.



## సీఐ అంజనేయులుకు ఉత్తమ సేవా అవార్డు పట్ల హర్షం

*హాలియా, ప్రభాతవార్త జనవరి 26:*



అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన వికారాబాద్ సీఐ అర్వపల్లి అంజనేయులుకు ఉత్తమ పోలీస్ సేవా అవార్డు రావడం పట్ల పేరూరు గ్రామ ప్రజలు హర్షం వ్యకంతం చేశారు.¬ాపేరూరు గ్రామంలోని శిథిలావస్థకు చేరుకున్న అతి పురాతనమైన, ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సీఐ శ్రీకారం చుట్టారని, సుమారు కోటిన్నర రూపాయల వ్యయంతో దాతల సహకారంతో ఆయన ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. నిర్మాణం చేపట్టడంతో పాలటు మరో పక్క సీఐగా విధులు నిర్వహిస్తున్నారని గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంజనేయులుకు ఉత్తమ పోలీస్ అవార్డు అందుకోవడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ?లాంటి ఉత్తమ అవార్డులు మరెన్నో అందుకోవాలని గ్రామ ప్రజలు అకాంక్షించారు.

# ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

*రామన్నపేట, జనవరి26 ప్రభాతవార్త*

74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్దానిక మున్సిఫ్‌కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రదీప్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించగా తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎం.పి.డి.వో ఆఫీస్ ఆవరణలో ఎం.పి.డి.వో జలేంధర్‌రెడ్డి, స్ధానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ జి.వీరన్న, గ్రామపంచాయితీ ఆవరణలో కార్యదర్శి ఖదీర్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే సుభాష్ సెంటర్లో నకిరేకంటి మెగులయ్య, స్వర్ణకార సంఘం భవనం వద్ద సంఘం మండల అద్యక్షులు కన్నెగంటి వెంకటేశ్వరాచారి, టెరికాటన్ చేనేత సహకార సంఘం భవనం ఎదుట కార్యదర్శి దొంత నాగరాజు, చేనేత లక్ష్మీసిల్క్ సహకార సంఘం భవనం ఎదుట కార్యదర్శి వనం లక్ష్మణ్‌లు జాతీయ జెండాను ఎగురవేసారు. కెనరాబ్యాంకు కార్యాలయం ఎదుట మేనేజరు ప్రవీణ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం తెలంగాణ ఉద్యమనేత తెలంగాణ ఉద్యమ ఫోరం మండల అద్యక్షులు ఎస్.కె చాంద్‌ను శాలువాతో సత్కరించారు.



## రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది

*రామన్నపేట, జనవరి26 ప్రభాతవార్త*



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని అందులోని విలువల్ని కాపాడే భాద్యత ప్రతీ ఒక్కరిదని సి.పి.యం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం మండలంలోని దుబ్బాకలో భగత్‌సింగ్, చేగువేరా యువజన సంఘాల ఆద్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ పీఠికపై యువకులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు రాజ్యాంగమే ప్రస్తుతం ప్రధాన ఆధారమని, భారత రాజ్యాంగాన్ని కాపాడటం పోరుడిగా మన భాద్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేకల జలేంధర్, కంభాలపల్లి సాయి చరణ్, పుట్టల ఉదయ్, గట్టు మల్లికార్జున్, జంపాల దినేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలో గురువారం జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మానే ఉమాదేవి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, పిఏసిఎస్‌లో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ శ్రీనివాసరావు, ఎంఆర్సిలో ఎంఈఓ కృష్ణ, సబ్ స్టేషన్‌లో ఏఈ బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చారి, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం మదన్మోహన్, పడాల విద్య సంస్థల్లో చైర్మన్ పడాల శ్రీనివాస్, వెలుగు కార్యాలయంలో ఏటిఎం యాదగిరి, అంగన్వాడి కేంద్రాల్లో పుట్ట సునీత, పత్తిపాటి పారిజాత, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు బోరెడ్డి వేజ హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, కోమటిరెడ్డి సంతోష్, మోహన్‌బాబు, ప్రతిభా రాజేష్, కో ఆప్షన్ రహమత్, అధికారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులను మించిన దైవం లేదు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ అధ్యక్షుడు ఆచార్య మానస చెన్నప్ప అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని సత్యప్రకాశానంద సేవాశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాములవారి 19వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ప్రణవ పథకారోహణము, ధన్వంతరి హోమము, దైవ ప్రార్థన, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణం, మాతృ పితృ పూజ, శ్రీ గురు అష్టోత్తర శతనామార్చన అనంతరం ఆధ్యాత్మిక ఉపన్యాసంలు నిర్వహించారు. యాదాద్రి భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు అధ్యాత్మిక ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహజకవి వేదశ్రీ, మెరుగు వెంకట దాస్, డాక్టర్ రాధాశ్రీ, సూర్యప్రకాశానంద, సత్యప్రకాశానందగిరి స్వామి, డాక్టర్ అక్కిరాజు, సుందర రామకృష్ణ, గుడి గంటల రాములు, నిర్వి శేషనంద స్వామి, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి, మెరుగు సదానందం, డాక్టర్ అంబటి శ్వేతావినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత కరుణాసాగర్, రమాకాంత్ శర్మ, పెండెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి ఆర్థిక సహాయం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థిని మాలోతు కవితకు టిఆర్ఎస్ యువనేత గట్టు తేజస్వీ నిఖిల్ రూ.25వేలు, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ రూ.10వేలు అందజేశారు. 2022 సంవత్సరంలో 10వ తరగతి మొదటి స్థానం సాధించిన గడ్డి స్వాతికి రూ.5వేలు, రెండవ స్థానం సాధించిన గుగులోతు శ్రీవాణికి రూ.3వేలు, విద్యార్థులకు క్రీడా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, సర్పంచ్ యాట పోచమని పెంటయ్య, ఉపసర్పంచ్ సీతరాజు, ఎస్ఎంసి చైర్మన్ కొమరయ్య, హెచ్ఎం పైడిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



మండలంలోని వివిధ గ్రామాలు మండల కేంద్రంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలును గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, తహసిల్దార్ ఎం.జయమ్మ, ఎంపీడీవో యాదగిరి, ఎస్సై జి.మధు, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడెం నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి, రిపబ్లిక్ డే వేడుకలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పురపాలక కేంద్రంలోని శ్రీ సర్వసతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్వసతి దేవి జన్మదిన సందర్భంగా చిన్నారి విద్యార్థులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బాల బాలికలకు నూతన పలకలను అందజేసి ఓంకారంతో అక్షరాభ్యాసం చేయించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండాను పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ సింగనబోయిన సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ.. రిపబ్లిక్ డే విశేషతను తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి ఇష్టపడి క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని





ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామిన్ భాస్కర్, ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, అనిత, మాధవి, లలిత, అలివేలు, శ్రీలత, జ్యోతి, మనీషా, శిరీష, సృజన, ప్రసన్న, లావణ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మోటకొండూరు, ప్రభాతవార్త :

మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జ్యోతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరాస్వామి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై మధుసూదన్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో సుజాత, గ్రామపంచాయతీకార్యాలయం వద్ద గ్రామసర్పంచ్‌లు పాఠశాలలో మరియు మహాత్మ జ్యోతిభాఫూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వివిధపార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల అధ్యక్షులు రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతుల తిరుమలరెడ్డి, జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామాల్లో సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గోశాలలో గరుకు స్తంభం ప్రతిష్టాపన

ఆలేరుటౌన్, జనవరి 26, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపాలిటీలోని బహదూర్‌పేటలక్ష 6వ వార్డులో ఉన్న శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలలో గోశాల వ్యవస్థాపక అద్యక్షురాలు జి. మాధవి, ఉమ్మారెడ్డి ఆధ్వర్యంలో గరుకు స్థంభం వేద పండితులు శేషగిరిరావు నేతృత్యంలో గురువారం రోజున ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా గోశాలలోని గోమాతలకు నూతనంగా ప్రతిష్టాపన చేసిన గరుకు స్తంబానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోశాల కమిటీ సభ్యులు ప్రముఖ డాక్టర్ గోవిందరాజుల కళ్యాణ్‌రెడ్డి, జంపాల దశరథ వట్టిపల్లి సిద్ది మల్లయ్య, జంపాల శ్రీనివాస్, కడకంచి శ్రీనివాస్, పరిష నరేష్, రాయపురం శ్రీనివాస్, వస్పరి ఐలయ్య, వస్పరి నర్సయ్య, వస్పరి బాలయ్య, స్వామి, బాలరాజు, దయ్యాల సంపత్, వట్టిపల్లి వెంకటేశ్, కుండే బీరయ్య, కోరుటూరి శ్రీనివాస్, దాప బాలయ్య, వస్పరి శ్రీనివాస్, ముద్దపాక బిక్షపతి, ముద్దపాక విజయ్, పల్లె పరుశరాములు, సంగి విక్రమ్



సంగీ రంజిత్, కొలనుపాక రామకృష్ణ, దొంతుల అశోక్, జంపాల సునీతల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియంను మోడల్ స్టేడియంగా అభివృద్ధి చేస్తాం:

ఆలేరుటౌన్, జనవరి 26, ప్రభాతవార్త:



ఆలేరు ఇండోర్ క్రీడల స్టేడియంను ఉమ్మడి జిల్లాలోనే మోడల్ స్టేడియంగా అభివృద్ధి చేస్తామని స్పోర్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఈడిగ ఆంజనేయులు గౌడ్ అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతతో కలిసి పరిశీలించిన సందర్భంగా ఏడెకరాల స్థలంలో స్టేడియంను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునీత కోరిక మేరకు స్టేడియంలో సింథటిక్ ట్రాక్, గ్యాలరీ, ప్రహారీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇందుకు అవసరమైన అంచనాలను శాఖ పరంగా త్వరిగతిన పంపించాలని జిల్లా క్రీడల, యువజన శాఖ అధికారి కె. దనుంజయనేయులును ఆదేశించారు. ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్, వైస్ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్ శ్రీకాంత్, వెంకటేశ్, కృష్ణం రాజు, బాబు, జింకల భరత్, మన్నే సంతోష్ పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆలేరుటౌన్, జనవరి 26, ప్రభాతవార్త:



పట్టణ కేంద్రంలో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ రామకృష్ణ గాందీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ, బారతదేశ అభివృద్ధి కోసం ప్రజలందరూ పాటుపడాలని సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఇద్రిస్, ఆర్ఐ నరేందర్‌చారీ, ఏఎస్ఓ సంతోష్, విఆర్ఏ రసమళ్ల సంతోస్, కార్తీక్, రమేస్, బాస్కర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంపీడీవోగా గీతారెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో తమ తమ విధులలో ఉత్తమ ప్రతభ కనపరిచి, ప్రజలకు సేవ చేసినందుకుగాను ఉత్తమ సేవా పురస్కారాలు అందించడం జరుగుతుంది. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వలిగొండ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న లేంకల గీతారెడ్డికి ఉత్తమ ఎంపీడీవో ప్రశాంశ పత్రాన్ని కలెక్టర్ ప్రమీలా సత్పతి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి ఆమెకు అందించారు.

# రెపరెపలాడిన జాతీయ పతాకం

వలిగొండ ప్రభాతవార్త:



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ, ప్రైవుటు కార్యాలయాలలో, పాఠశాలల్లో, యువజన సంఘులు, వివిధ పార్టీల, వివిధ కుల సంఘాల కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహాసీల్దార్ కార్యాలయంలో తహాసీల్దార్ గణేష్‌నాయక్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో లేంకల గీతారెడ్డి, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కోనపురి కవిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో బోళ్ళ లలిత శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని నెమలికాల్వ గ్రామానికి చెందిన రేగు బీరప్ప, నిలిగొండ భారతమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరి అయిన చెక్కులను సర్పంచ్ వంగాల బిక్షపతిగౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారగండ్ల లింగస్వామి, రేగు మల్లేశం, వంగాల శ్రీనివాస్, నిలగొండ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# తహాసిల్దార్ కార్యాలయంలో మొరాయించిన జాతీయ జెండా

వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ తహాసిల్దార్ కార్యాలయం ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీ జెండాను తహసిల్దార్ గణేష్ నాయక్ ఎగురువేస్తుండగా జెండాను పైవరకు తాడుతో లాగాక జెండాకు వేసిన ముడి విడిపోక పోవడంతో తిరిగి జెండాను దించి మరళా జెండాను ఎగురవేశారు. రాజకీయ పార్టీల నాయకులకు సమాచారం అందించలేదని సీపీఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సిర్పంగి స్వామి తహాసీల్దార్‌ను ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

*దేవరకొండ, జనవరి 26, ప్రభాతవార్త:*

దేవరకొండ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో 74వ గణతంత్ర దినత్సోవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ నాయకులు పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం బారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాడిత్య రమేష్ నాయక్ మాట్లాడుతూ గణతంత్ర దేశంగా ఏర్పడి సునంపన్నమైన బహువిధమైన మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మన రాజ్యాంగానిది అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్తకు పునాది అయిన బారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజని ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం పండుగను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని వారు కోరారు. టీపీసీసీ నాయకులు సిరాజ్ఖాన్, చందంపేట పీఏసీఎస్ చర్మన్ జాల నరసింహారెడ్డి, దేవరకొండ పట్టణ అద్యక్షులు యూనుష్, దేవరకొండ మండల అధ్యక్షులు లోకసాని శ్రీదర్‌రెడ్డి, ముక్క మల్ల వెంకటయ్య, నారాయణ, గౌరీ శంకర్,



కేతావత్ రమేస్, హరిలాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర రమేష్, హరిలాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులుగా ఎంపిక

*మోతె, జనవరి 26, ప్రభాతవార్త:*

మండలంలో ఇద్దరు ఉత్తమ అధికారులుగా ఉన్నతాదికారులు ఎంపిక చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో 74 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో





భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్ల కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఎంపికైన వారిలో ఎంపీఈఓ హరిసింగ్ నాయక్, ఆర్ఐ అజయ్, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. వీరికి కలెక్టర్ అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. వీరిని తోటి ఉద్యోగులు, మండల ప్రజలు అభినందించారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*మోతె, జనవరి 26, ప్రభాతవార్త:*

మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యాదగిరి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటాచారి, ప్రభుత్వ ఆసుపత్రిలో నాగరాజు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో అరుణ, విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాదికారి గోపాల్‌రావు, పోలీస్ స్టేషన్ లో నాగభూషణ రావు, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం వెంకయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల





అద్యక్షులు శీలం సైదులుయాదవ్, ప్రైవేట్ పాఠశాలలో నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య యోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్య పలాలను అనుభవించేందుకు తోడ్పడిన గొప్ప భక్తులందరికి స్మారక దినోత్సవంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. గణతంత్ర దినోత్సవ స్పూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ ముప్పాని ఆశ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

*నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త*

యువత తమ శ్రమను పెట్టుబడిగా పెట్టి అనేక రంగాలలో స్వయంఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలని, వారి కుటుంబాలకు ఆసరాగా ఉండాలని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ అన్నారు. గురువారం నార్కట్పల్లి మండల కేంద్రంలో గంట శ్రీనివాస్ ఏర్పాటు చేసిన టీహౌస్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో దుబ్బాక శ్రీధర్, మేడబోయిన శ్రీనివాస్, దూదిమెట్ల శ్రీనివాస్, బొబ్బలి శ్రవణ్, పుల్లెంల మహేశ్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, పట్టణ శాఖ



యువజన అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, బబ్బలి దేవేందర్, జినుకల కార్తిక్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

## రాఘవాపురం పాఠశాలకి మైక్ సెట్ బహుకరణ

*మోతె, జనవరి 26, ప్రభాతవార్త:*

మండలంలోని రాఘవాపురం ప్రాథమిక పాఠశాలకి గ్రామ వాస్తవ్యులు కొరివెల్లి లింగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కొరుపెల్లి వినయ్ మైక్ సెట్‌ను అందజేశారు. 7 వేలు విలుగల రీచార్జబుల్ మైక్ సెట్‌ని పెన్ డ్రైవ్‌ని పాఠశాలకు అందజేశారు. వారికి, ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండాల గంగులు, ఉపసర్పంచ్ పజ్జూరి రేణుక శ్రీశైలం, విద్యా కమిటీ చైర్మన్ పజ్జురి ఉపేందర్, కొరిపల్లి విక్రమం, పాఠశాల ఉపాధ్యాయురాలు వినోదబాయ్, అంగన్వాడి టీచర్స్ రోజా, పార్వతి, వార్డు మెంబర్లు బూడిద లింగయ్య, పజ్జురి సత్యవతి గోపి, నాగరాజు, రాములు, సైదులు, నర్సయ్య, జానకి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల కరపత్రిక ఆవిష్కరణ

*నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త*



తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసంలో నిర్వహించే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రికను గురువారం నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగనున్న ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కపకు పాత్రులు కావాలని, అనేక ప్రారంతాలనుండి వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఇంద్రసేనారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

*నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త*



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గత వారం రోజులుగా చెర్వుగట్టు గ్రామంలోని గుమ్మలబావి గ్రామంలో నిర్వహించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు దివంగత రేగట్టె దినేష్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు మెదటి బహుమతి రూ.10,000/-, రెండవ బహుమతి రూ.5000/-లను చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ అందజేశారు. గురువారం గ్రామంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా త్రివర్ణ పతాకావిష్కరణ అనంతరం యువతకు బహుమతులు అందజేశారు. క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యం లభిస్తాయని ఆయన అన్నారు. యువత ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో గ్రామపంచాయితీ వార్డు సభ్యులు, టోర్నమెంటులో పాల్గొన్న క్రీడాకారులు, గెలుపోందిన యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు అండగా

*నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త*

గ్రామంలోని సర్కారుబడిలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్ధులు నష్టపోవద్దనే లక్ష్యంతో వాలంటీరును నియమించి తమ సొంత నిధులతో జీతాలను కూడా అందజేశారు చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా వాలంటీరును నియమించగా విద్యార్ధులకు విద్యాబోధన చేస్తున్న వాలంటీరును అభినందిస్తూ వారికి



సర్పంచ్ బాలకృష్ణ, దాసోజు కోటిలు కలిసి రూ.18,000/- గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త*

రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 74 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలమంతటా ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో ,కళాశాలల్లో, గ్రామాల ప్రధాన కూడళ్ళలో, వివిధ యునియన్ల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి రాజ్యాం నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్ సేవలను కొనియాడారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, అన్ని పార్టీల కార్యాలయాల్లో, వాసవీ భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ జరిగింది. ఎంపిడిఓ కార్యాలయంలో సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో ఇంచార్జ్ తహశిల్దార్ మురళి మోహన్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రామకృష్ణ, గ్రామపంచాయితీ కార్యాలయంలో దూదిమెట్ల స్రవంతి వెంకన్న, వాసవి భవన్‌లో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో రంగా శేఖర్, ప్రధాన కూడలిలో వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, చెర్వుగట్టు దేవస్థాన ఆవరణలో కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్‌లు పాల్గొని జెండాను



ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాదయ్య, ఎంపిటిసిలు పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య గౌడ్, దుబ్బాక పావని శ్రీధర్, మేకల రాజిరరెడ్డి, ఉంఢ్ర భాగ్యమ్మ లింగారెడ్డి, చిరుమర్తి యాదయ్య, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, వేముల నర్సింహ్మా, వడ్డెగోని నర్సింహ్మా, ఆయా గ్రామాలు, కార్యాలయాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళలను ప్రోత్సాహించాలి: చంద్రారెడ్డి

*బొర్రాయిపాలెం(త్రిపురారం), జనవరి 26 ప్రభాతవార*

మానసిక, ప్రశాంతత, అత్యాధ్మికతను మేళాయించి, శారీరక దృఢత్వంతో పాటు స్నేహసంబంధాలను పెంపొందించే గ్రామీణ కళలను ప్రోత్సహించాలని నిడమనూరు ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని బొర్రాయిపాలెంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భారత్ కోలాట బృందం సౌజన్యంతో శ్రీవెంకటేశ్వర మహిళా కోలాట బృందం ప్రత్యేకంగా రంగురంగుల విద్యుత్‌దీపాలతో ఏర్పాటు చేసిన వేదికపై నిర్వహిస్తున్న కోలాట ప్రదర్శనను మాజీ ఎంపిపి మర్ల సుశీలతో కలిసి బుధవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం మర్ల చంద్రారెడ్డి-సుశీల దంపతులతో పాటు కోలాట శిక్షకులు నాగార్జున, సహాయకులు సతీష్‌తో గ్రామ పెద్దలు, దాతలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నిర్వాహకులను ప్రత్యేకంగా ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు



రాయినబోయిన వెంకన్నయాదవ్, గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ యర్రబోయిన లింగయ్య, యల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలు రద్దు కోరుతూ ట్రాక్టర్లతో ర్యాలీ

*మిర్యాలగూడ అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త*

వ్యవసాయ చట్టాల రద్దు సందర్భంగా ప్రధానమోదీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అకిలభారత కిసాన్ సభ(రైతుసంఘం) ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడలో చేపట్టిన రైతు ట్రాక్టర్ల ర్యాలీ విజయవంతమైంది. నిరసనకు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పెద్ద సంఖ్యలో తమ ట్రాక్టర్లతో తరలివచ్చారు. ర్యాలీకి వామపక్ష ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపి పాల్గొన్నారు. సంఘం జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , జాతీయ నేత సారంపల్లి మల్లారెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మూడు రైతు, వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని, రైతుల అందోళనతో వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. అ చట్టాల రద్దు సమయంలో ప్రధాని మోడి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. పార్లమెంట్‌లో కనీస మద్దతు ధర చట్టం



చేసి రైతులు పండించిన పంట మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను అదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి , సీతారాములు, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి , గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*డిండి, జనవరి 26 ప్రభాతవార్త*

మండలకేంద్రంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నందు ఎస్సై సురేష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రశాంత్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ గిరిబాబు, పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, తహశీల్దార్ కార్యాలయంవద్ద తహశీల్దార్ ప్రశాంత్, పిహెచ్‌సిలో డాక్టర్ శైలి, జెడ్పిహెచ్‌ఎస్ ప్రబుత్వ పాఠశాల వద్ద హెడ్మాస్టర్ పెంటావతి, ఎంపీపీ ఎస్ ప్రైమరీ స్కూల్ వద్ద హెడ్మాస్టర్ సత్యనారాయణ, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ నరసింహ ఆదర్శ పాఠశాల యందు ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి, కస్తూర్బా పాఠశాలయందు ఎస్‌హెచ్‌ఓ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల యందు ప్రిన్సిపల్ పద్మ, వెటర్నరీ హాస్పిటల్ వద్ద డాక్టర్ వెంకటేష్, ఐటిఐ కళాశాల



వద్ద ప్రిన్సిపల్ భయ్యా మల్లయ్య, బీసీ హాస్టల్ ఎస్సీ హాస్టల్ వద్ద వార్డెన్స్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, చైతన్య యువజన సంఘం వద్ద సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ అధికారులు ప్రజాప్రతినిధులు జెండాలను ఆవిష్కరించారు.

# గణతంత్రదినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ



*నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త*

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువజన నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్. అణగారిన వర్గాలకు స్వేఛ్చా సమానతలు కల్పించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, దేశం పట్ల మన బాధ్యతలను విస్మరించోద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీధర్, బొబ్బలి శ్రవణ్, జనిగె నాగరాజు, పుల్లెంల వెంకట్, నడింపల్లి మహేశ్, జినుకల కార్తిక్ , బొబ్బలి దేవేందర్, వాజిద్ అలీ, యువజన నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబానికి అర్థిక సహాయం



*దుబ్బతండా(మిర్యాలగూడరూరల్), జనవరి 26 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం దుబ్బతండా సర్పంచ్ మాలోతు అంజమ్మ కుమారుడు హరిబాబునాయక్ ఈనెల 18న ఖమ్మంలో ఏర్పాటు చేసిన బిఅర్ఎస్ బహిరంగ సభకు వెళ్తూ బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందాడు. కాగా గురువారం గ్రామంలో నిర్వహించిన హరిబాబు సంస్మరణ సభలో మండల సర్పంచులఫోరం ఆధ్వర్యంలో సేకరించిన ర.2లక్షల చెక్కును మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చేతుల మీదుగా హరిబాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ పరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రో ఇండ్రస్టీస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), సర్పంచులు భాణావత్ లలితసక్రునాయక్, ధారావత్ రామచంద్రునాయక్, చౌగాని బిక్షంగౌడ్, శంకర్‌నాయక్, వెంకటరమణనాయక్, రవి, మల్లికంటి అనూషరేణుబాబు, సైదానాయక్, బోగబోయిన రాజుయాదవ్, నాయకులు స్కైలాబ్‌నాయక్, చిట్టిబాబు, వినోద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం: జైవీర్‌రెడ్డి

*త్రిపురారం, జనవరి 26 ప్రభాతవార్త*



జన్మనిచ్చిన ఊరు, కన్న తల్లి రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కంపసాగర్ ప్రభుత్వ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన యువనాయకులు కొండా భాస్కర్ తన దాతృత్వంతో రూ.35వేల విలువ చేసే చేతిపంపుతో పాటు క్రీడాకారులకు క్రీడా దుస్తులను ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతితో కలిసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి మట్టయ్య, టిపిసిసి ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి , ప్రధానోపాధ్యాయులు పద్మ, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# లకితకు పలువురు అభినందనలు

*మిర్యాలగూడ క్రైం, జనవరి 26 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లో ఈనెల 26న జరిగిన అండర్-19 బాలికల కరాటే పోటీలో మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామానికి చెందిన గబ్బిలాల లకిత గోల్డ్ మెడల్ సాధించింది. విజేతను అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్ గురువారం అభినందించారు.

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం పట్టణ, మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీల్లో, విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య పలు కార్యాలయాల్లో అధికారులు, నాయకులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి డివిజన్ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రణాళిక చదివి పౌరులకు వినిపించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనిల్‌కుమార్, డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు, ఎడిఎ కార్యాలయంలో ఎడిఎ పోరెడ్డి నాగమణి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ మమత, ఎఓ కార్యాలయంలో ఎఓ కళ్యాణ్‌చక్రవర్తులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ



కార్యక్రమంలో గణతంత్ర వేడుకల్లో భాగంగా టిఎన్‌జిఓ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించగా విజేతలకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీఓ చెన్నయ్యల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సైదులుగంగపుత్ర, మధుసూధనచారి, ఈఈ కరుణాకర్, హబీబ్, సుస్రత్‌అలీ, జానీపాషా, కృష్ణనాయక్, తహశీల్దార్ అనిల్‌కుమార్, హాజీ, కళ్యాణ్, శేఖర్‌రెడ్డి, జానకమ్మ, అనిత, శ్రీలత, ఇందిర, పావని తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం భారత 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు,



రాష్ట్ర అగ్రోస్ డవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఎపిఓ శిరీష, ఎపిఎంలు కృష్ణమూర్తి, శేషన్న, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ఎఇఓలు సైదులు, రమేష్, షఫీ, స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి వడ్డెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి చిలకల వెంకన్న, నసిరోద్దీన్‌బాబా, గంధం శ్రీనివాస్, నాగేందర్, మేక అంజి, నగేష్ ఏచూరి అనంతరాములు, వెంకటేశ్వర్లు, శంకర్‌రావు, రమేష్‌నాయక్, ప్రభాకర్,లింగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: భారత 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు గురువారం మండలకేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీల్లో, విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య పలు కారాయాలలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కెసి ప్రమీల, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఎఓ గుర్రం సరిత, నీటిపారుదలశాఖ కార్యాలయంలో డిఇ కేశవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ గుండు శోభన్‌బాబు, ఎంఆర్‌సి భవనంలో ఎంఇఓ బాలాజీనాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ శంకర్, ప్రియాంక, కృషి విజ్ఞాన కేంద్రంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, స్త్రీశక్తి భవనంలో ఎపిఓ అశోక్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి డి.భారతి, నాయబ్ తహశీల్దార్ గాదె సైదులు, ఆర్‌ఐలు గుండెబోయిన సైదులుయాదవ్, ఝూనీస్, ఎఇ శ్రీనివాస్, ఎంపిఓ బిక్షంరాజు, పర్యవేక్షకులు సత్యప్రభ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




*కట్టంగూర్, జనవరి 26 ప్రభాతవార్త*

మండలకేంద్రంతోపాటు మండలపరిధిలోని ప్రభుత్వ,ప్రయివేట్ కార్యాలయాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్‌ఐ రాధారపు అంజయ్య, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పోరెళ్ల సునీత, పిఎసిఎస్‌లో చైర్మన్ నూక సైదులు, పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచి చెనగోని సతీష్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఎఓ ఎస్.శ్రీనివాస్, కస్తూరిబాలో ప్రత్యేక అధికారిణి నీలాంబరి, విద్యుత్ కార్యాలయంలో ఎఇ కుమార్, జాతీయ జెండాలను ఎగురేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, డిటి సుకన్య, ఎంపిఓ మహ్మద్ అథర్ పర్వేజ్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎపిఓ కె.రాంమోహన్, ఎపిఎం చౌగోని వినోద, టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి ఛత్రపతి, ఉపసర్పంచి అంతటి శ్రీను, గట్టిగొర్ల సత్తయ్య, గద్దపాటి దానయ్య,మిట్టపల్లి శివశంకర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఆర్ఐ కుమార్‌రెడ్డికి ఘన సన్మానం

*కట్టంగూర్, జనవరి 26 ప్రభాతవార్త*




మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సిరిగిరి కుమార్‌రెడ్డిని గురువారం మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. తొలుత 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్ జెండావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్ఐ కుమార్‌రెడ్డిని తహశీల్దార్‌తోపాటు కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఎలు శాలువాలు, మెమెంటోతో సత్కరించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుకన్య,ఎఎస్‌ఓ రేణుక, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి,నరేష్, విఆర్‌ఎలు నార్ల శ్రీను,గాలం జానయ్య, మల్లిఖార్జున్,సువర్ణ, ఎడ్ల రవి, మెట్టు శివ, షేక్ బాబా, గోగు లింగయ్య, శ్రీరాములు, అంతయ్య పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

*డిండి, జనవరి 26 ప్రభాతవార్త*



డిండి మండల పరిధిలో గల కిష్టాంపల్లి గేట్ సమీపాన నిర్వహిస్తునటువంటి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం టిపిసిసి కార్యవర్గసభ్యులు నేనావత్ కిషన్ నాయక్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడ ప్రాంగణమంతా ఆనందదాయకంగా మారింది. కిషన్‌నాయక్‌కు బాణసంచా కాలుస్తూ స్వాగతం పలికారు. అనంతరం కిషన్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్థాయని, విద్యార్థులు జీవితాల్లో ఆటలు ఎంతో ముఖ్యమన్నారు.ఈక్రికెట్ టోర్నమెంట్ మొదటి బహుమతి దాతగా 25,116రూ.కిషన్ నాయక్ అందజేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ రమావత్ జగన్‌లాల్‌నాయక్,పిసిసి సభ్యులు కేతావత్ బిల్యా నాయక్, డాక్టర్ రవినాయక్,మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, క్రీడ నిర్వహకులు వరికుప్పల శేఖర్, యువజన కాంగ్రెస్‌నాయకులు జైపాల్ సింగ్‌నాయక్, చిత్రం రమేష్,నేనావత్ లక్ష్మణ్‌నాయక్ , అంకురి మల్లేష్,శివ కుమార్ వివిధ గ్రామాల క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అందుబాటులో ఉండటమే లక్ష్యం

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య

*కట్టంగూర్, జనవరి 26 ప్రభాతవార్త*




కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండటమే తన లక్ష్యమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పేర్కొన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కట్టంగూర్ మెయిన్‌సెంటర్‌లో ఏర్పాటుచేసిన జెండావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి, టిపిసిసి ప్రతినిధి సుంకరబోయిన నర్సింహయాదవ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బెల్లి సుధాకర్, మల్లెబోయిన యాదగిరి, అనంతరెడ్డి, గట్టిగొర్ల సత్తయ్య, చెరుకు యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ముక్కాముల శేఖర్, ఏనుగు సైదులు, కాపుగంటి గోపి, బొడ్డుపల్లి సైదులు, గౌర నర్సింహ, బొజ్జ శ్రీను, మేడి విజయ్, అంతటి సతీష్, అంతటి రామకృష్ణ, యర్కల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సిఎస్ ఫౌండేషన్ అద్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్దఅడిశర్లపల్లి,జనవరి26,ప్రభాతవార్త:

మండలంలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడకలను సిఎస్ ఫౌండేషన్ ఆద్వర్యంలో గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆట పోటీలను నిర్వహించారు. అందులో గెలుపుపొందిన 250 మంది పాఠశాల విద్యార్థులకు బహుమతులను సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి యాదగిరి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ ఉన్నట్టు వంటి విద్యార్థులకు ఎల్లప్పుడు సిఎస్ ఫౌండేషన్ వారికి సహకరిస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి మా సిఎస్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ్మా, సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, ప్రదానోప్యాయులు సాగర్, మార్కెట్‌కమిటి సభ్యులు యర్ర యాదగిరి, బోయ సుదాకర్‌రెడ్డి, పిఈటి ఇద్దయ్య, గోలి రవి, ఈశ్వర్, నితిన్, శ్యామ్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతోనే ప్రశాంతత

పెద్దఅడిశర్లపల్లి,జనవరి26,ప్రభాతవార్త:



దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు, గురువారం నాడు మండలంలోని అక్కంపల్లి పునరావాస కేంద్రంలోని శివాలయంలోని విగ్రహా ప్రతిష్ట కార్య క్రమాన్నికి గుత్తా సుఖేందర:రెడ్డి, ఎమ్మెల్యే రవిందర్‌కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటి సభ్యులు వారిని శాలువాలతో సత్కరించారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచి ంతన అలపర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం దేవాలయల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ్మా, ఎంపీపీలు వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ యాల్గూరి వల్లపురెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా. మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి, సర్పంచులు కల్గూరి శ్రీనివాస్‌రెడ్డి, శీలం శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కళమ్మకర్ణయ్య, బోడ్డుపల్లి మహేందర్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి

బీబీనగర్, జనవరి 26 ప్రభాతవార్త



బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ సరస్వతి కూతురు వివాహ వేడుకల్లో రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగిల్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, నాయకులు చెంగల్ వెంకట కిషన్‌రావు, ఆకుల ప్రభాకర్, చింతల సుదర్శన్‌రెడ్డి, సోమ్ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త




చౌటుప్పల్ మండలంలో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వాడ వాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. పల్లె పల్లెలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో జడ్జీ చందన, ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, మండల పరిషత్ ముందు ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భాస్కర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ మల్లికార్జున్‌రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సిఐ విజయ్‌కుమార్, సింగిల్‌విండో కార్యాలయంలో సిఇఓ రమేష్, ఓఎ కార్యాలయంలో ముత్యాల నాగరాజు, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, శాఖా గ్రంధాలయం ముందు చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, గురుకులంలో ప్రిన్సిపల్ సరోజనమ్మ, రెడ్‌క్రాస్ ఆద్వర్యంలో చైర్మన్ ఢిల్లీ శంకర్‌రెడ్డి, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గ్రామ గ్రామాన పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రాజీవ్ ట్రస్టు భవన్ ముందు డా॥రావుల మాధవరెడ్డి, బిఆర్ఎస్ భవన్‌లో టిడిపి అధ్యక్షులు హన్నుబాయి, కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో సైతం పార్టీల నాయకులు పతాకాలను ఆవిష్కరించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి బాల్యం వెంకటాచలపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## రహదారి దిగ్భందన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త




ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా మాదిగలను మోసం చేస్తున్న బిజెపి పార్టీపై ఒత్తిడి పెంచే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర వ్రహించతలపెట్టిన విజయవాడ-హైద్రాబాద్ జాతీయ రహదారి దిగ్భందన కార్యక్రమానికి మాదిగలు తరలి రావాలని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ చంద్ర స్వామి పిలుపునిచ్చారు. స్థానిక అంబేద క్ర్ యువజన సంఘం భవనంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జనాభాలో 18 శాతం ఉన్న మాదిగలను ఏకం చేస్తూ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపికి డిపాజిట్లు రాకుండా చేయాలన్నారు. ఈ సమావేశంలో కానుగంటి శ్రీశైలం, ఎండబ్ల్యూజెయు రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేశం మహాజన్, లందగిరి బీమయ్య, ఎర్ర పెంటయ్య, ఊదరి శ్యామ్, బోదుల నరేష్, ఆరుట్ల లింగస్వామి, ఊదరి స్వామినాథం, ఎల్వర్తి జంగయ్య, నర్సింహా, బోదుల లింగస్వామి తదితరులున్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి, జనవరి 26 ప్రభాతవార్త



డిండి మండలం ఖానాపురంలో శ్రీ హరిత సోమేశ్వర, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గిఉండాలన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ని ఆలయ కమిటీ సబ్యులు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ తూం నాగార్జున్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, శాంతిగూడెం సర్పంచ్ చింతలపూడి ఇందిరాభాస్కర్ రెడ్డి, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంత రావు, గోరేటి వెంకటయ్య, వెంగల్ రావు, బోడ్డుపల్లి కృష్ణ, బోడ్డుపల్లి జయంత్, శ్రవణ్, ఖానాపురం సర్పంచ్ విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్దఅడిశర్లపల్లి,జనవరి26,ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామలల్లోని ప్రభుత్వ, ప్రవేయిట్ సంస్థల యందు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నాడు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహాశీల్థార్ కార్యలయంలో ముందు తహాశీల్థార్ ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఏసీఎస్ కార్యలయంలో చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి, గుడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వీరబాబు, స్థానిక గ్రామపంచాయతి కార్యలయంలో గోర్ల సైదమ్మశ్రీనివాస్ లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 26 ప్రభాతవార్త

సంస్థాన్ మండల వ్యాప్తంగా భారత 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రాజు, ఎండిఓ కార్యాలయంలో ఎంపిడిఓ యాదగిరి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యుగేందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల పరిదిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార, వాణిజ్య సముదాయాల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు. నారాయణపురంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2001-2002 ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు పాఠశాలకు సమకూర్చిన బీరువాను బహుకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిలువేరు రమేష్, పాషా, రమేష్, జనగాం నర్సింహా, బొడ్డుపల్లి కృష్ణ, బైకని విజయ్‌కుమార్, విడం వినోద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



# ఘనంగా 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, జనవరి 26 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల వ్యాప్తంగా 74వ గణతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కారా ్యలయాల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమశీల్దార్ అశోక్‌రెడ్డి జెడాను ఎగురవేయగా, పోలీస్ స్టేషన్ ముందు సిఐ వెంకటయ్య, ఎయిమ్స్‌లో డైరెక్టర్ వికాస్ బాటియా, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ శ్రీవాణి, సింగిల్‌విండో ముందు చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పిహెచ్‌సి ముందు



వైద్యాధికారి డా॥యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, ఇందిరమ్మ కాలనీలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎపిఎం శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిణి దీప్తి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, పశువైద్య శాలలో ఉషలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ వద్ద ఉత్తమ సుఏవలు అందించిన వివిధ శాఖల అధికారులను



ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రావణి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డిలు శాలువాలతో సత్కరించి మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. వెంకిర్యాల గ్రామంలో భారత రాజ్యాంగం ఒక విశ్లేషణ పుస్తకంను రాజ్యాంగ అవగాహన వేధిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బీరం సతీష్‌కుమార్ ఆద్వర్యంలో ఆవిస్కరించారు. మండలంలోని కొండమడుగులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బిఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డిలు రూ. 30 వేలతో సమకూర్చిన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, రైతు బంధు మండల కన్వీనర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఎంపిఓ స్వాతి, ఆర్ఐ రమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, ఎంపిటిసి పంజాల రామాంజనేయులు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు చీర ఐలయ్య, సుధాకర్‌రెడ్డి, ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, గడ్డం బాలక్రిష్ణ, సంకూరి నాగరాజు, నారగోని మహేష్, గూదె శ్రీశైలం, కొలను దేవేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర ్పంచులు, ఎంపిటిసిలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శివస్వాముల నిత్య అన్నదానం

*చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన శివ దీక్షా శిభిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుక్కల నర్సింహ్ గురుస్వామి కుమారుడు రాము చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నరసింహ్, జూలు శంకరయ్య, దోటి రమేష్, తిగుళ్ల వెంకటేశం, వెంకటరమణ, బీమగోని శ్రీరాములు, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, అంకం శ్రీను, అంజయ్య, నరసింహ్, నోముల లింగస్వామి, సదానందం, కల్యాణ్, రమేష్, సైదులు, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*గుండాల ప్రభాతవార్త:*

గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జ్యోతి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ డి.యాకన్న, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ ప్రత్యూష, ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పందుల నరేష్, టీఆర్ఎస్ కార్యాలయంలో వద్ద మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్, బిజెపి కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు మరాఠి బీరప్ప, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ లింగాల భిక్షం తదితరులు జాతీయ జెండాలు ఎగరేసి ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని తర్కులశాపురం, సీతారాంపురం, మరిపడిగ, పెద్ద పడిశాల, గుండాల, వస్తాకొండూరు, రామారం, సుద్దాల, అనంతారం, వెల్మజాల, గంగాపురం, వంగాల



నూనెగూడెం, అంబాల బ్రాహ్మణపల్లి, కోమ్మాయిపల్లి, బుజ్జిబాబు తదితర గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, మాజీ ఎంపీపీలు ధ్యాప కృష్ణారెడ్డి,సంఘీ వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో భూమిపూజ

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 26 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం కడపగండితండా గ్రామ పంచాయతీలో భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత ఆధ్వర్యంలో మజాగోన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ఆర్థిక సహాయంతో నిర్మిస్తున్న కమ్యూనిటి భవనానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు పసుపులేటి నరేందర్ కృష్ణ, సర్పంచు కరంటోతు సాల శంకర్, వెంకటేశం, రాజు, బి.వెంకటేశం, సత్యం, లచ్చీరాం, రాము, రాజు, సోనా, బుచ్చా, శ్రీను, చక్రి తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి

*మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం నూతన ప్రెస్‌క ్లబ్ కార్యాలయాన్ని సర్పంచ్ పందిళ్లపలి ్ల శంకరరెడ్డి,ఎస్ఐ సురేష్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర ్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలకు జర్నలిస్టులంతా సహకరించాలని కోరారు. స్థానిక జర ్నలిస్టులకు ప్రభుత్వ పథకాలలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దారావత్ రవీంద్రనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా లలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎంపిటిసిలు సోమిరెడ్డి వెంకటరెడ్డి, రామకృష్ణ, అచ్యుతరావు, టియుడబ్ల్యుజెహెచ్- 143 అధ్యక్షులు బుర్రా రాజశేఖర్, స్తానిక విలేకరులు కొప్పు రావూరి విజయశంకర్, త్రిపురం నర్సింహారెడ్డి, సాముల వెంకటరెడ్డి, గోపిరెడ్డి, రఘురామచక్రవర్తి, వీరస్వామి, ఆదినారాయణ, గోపిరాజు, అంజి, వెంకట్, సైదాతోపాటు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలు వురు విలేకరులు, అన్ని గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా బహుమతుల ప్రదానోత్సవం

*మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో గురువారం గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఉత్తమ కార్మికులకు, ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కారి ్మక, ఉద్యోగ కుటుంబాలకు అన్ని విధాల సహాయ సహకారాలు, విద్య, వైద్యంతోపాటు పలు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాథరావు, సిద్దం వెంకటరత్నంతోపాటు ఉద్యోగులు, కారి ్మకులు, కుటుంబాల సభ్యులు, లిటిల్ సా ్కలర్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు అవార్డులు ప్రధానం

*గుండాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులకు గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఉత్తమ అధికారుల అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. మండల పరిధిలో చేపట్టే సంక్షేమ అభివృద్ధి పనులను శరవేగంతో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు తోడ్పడుతున్న ఎండిఓ శ్రీనివాసరావుకు, ఉపాధి హామీ పథకంలో ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కొల్లోజు నరేంద్ర చారిని, వెలుగు కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహిస్తున్న పి.బాలనారాయణలు జిల్లా కలెక్టర్ చేతలు మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎండి ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్‌రెడ్డిలు ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులకు ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్లటౌన్ జనవరి 26 (ప్రభాతవార్త**

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నేరేడుచర్లలో నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాలయాలలో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వాసిక్రల్ల సరిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శంకరయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నవీన్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, సహకార సంఘంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, శాఖ గ్రంథాలయంలోగ్రంథ మార్కండేయ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ శ్రీనివాస్, మార్కెట్ కమిటీలో కార్యదర్శి చీనానాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాస్, వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలతలు జాతీయజెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, లక్కుమళ్ళ జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి నర్సయ్య, వైస్‌ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుమలగిరి జనవరి 26 (ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలోపాటు మున్సిపాల్టీ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడ,వాడలా వీధివీధిలా మూడు రంగుల జెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ఉమేష్‌చారి, వ్యవసాయ కార్యాలయంలోఏవో వెంకటేశ్వర్లు, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం సైదయ్య, మున్సిపాల్టీ కార్యాలయంలో కమీషనర్ దండు శ్రీను, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కొమ్మినేని సతీష్‌కుమార్, పిఏసిఎస్‌లో చైర్మన్ పాలపు చంద్రశేఖర్, పిహెచ్‌సిలో డాక్టర్ వందన, ఎంఈవో ఆఫీస్‌లో ఎంఈవో కాంతయ్య, జడ్‌పిహెచ్ఎస్ తిరుమలగిరిలో అశోక్‌రెడ్డి, ఎంఆర్‌పి కార్యాలయంలో ఎంఈవో కాంతయ్యలు మూడు రంగుల జెండాలను ఎగురవేశారు. ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్ట్‌లు మూడు రంగుల జెండాను ఎగురవేశారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేసే సమయానికి పోలీస్‌సిబ్బంది లేకపోవడంతో తహసిల్దార్ పోలీస్ వారిపై ఆగ్రహబి వ్యక్తం చేశారు. అనంతరం పలువురు వక్తలు గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి నాయకులు పోరాటాల ఫలితమే నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలని, అంబేద్కర్ లాంటి మహనీయుల వలన నేడు ఈ కార్యక్రమంలో వేడుకలు నిర్వహించుకుంటున్నామనా న్నరు.వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జెండాలను ఎగురవేశారు.

### హాత్ సే హాత్ జోడోను ప్రారంభించిన ఇటికాల చిరంజీవి

**తిరుమలగిరి జనవరి 26 (ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ నుండి తెలంగణ చౌరస్తా వరకు హాత్ సే హాత్ జోడో అభినయ్ యాత్రను టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి ప్రారంభించారు. తెలంగాణజ్యోతిరావుపూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆరీ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజక వర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు ఈదుల రమేష్‌చంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సృజన్, కౌన్సిలర్ గుగులోతు భాస్కర్, గుండెపులి ఎంపిటిసి జవీలాల్ నాయకులు కృష్ణమూర్తి, అంజయ్య, జోజి, సుజన్, వంశీ, ఎండి షకీల్ పాల్గొన్నారు.

## దళిత బంధు కాదు దళారీల బంధు

**- వైఎస్సార్‌టిపి అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న**



**తిరుమలగిరి జనవరి 26 (ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధుపథకం దళారీల బంధు పథకంగా మారిందని వైఎస్ఆర్ తెలంగాణపార్టీ అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ ఏపూరి సోమన్న ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దళిత బంధు పథకం దళితులకన్నా దళారులకే ఎక్కువ లాభం చేకూరే విధంగా ఉందని చెప్పారు.ఈ స్కీం ఒక స్కామ్‌గా మారి ందని, అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కై దళితులకు చెందవలసిన రూ.10 లక్షలకు బదులు రూ. 6నుండి 7 లక్షల వరకే దళితులకు ఇచ్చి అన్యాయం చేసి కోట్లు దండుకున్నారన్నారు. దళితులను రాష్ట్ర ప్రభుత్వం మూడు ఎకరాల భూమి ఇస్తామని మోసం చేసిందని, ముఖ్యమంత్రిని చేస్తానని మంత్రి పదవులు ఇవ్వకుండా మోసం చేయడంతో పుట్ట దళితబంధు పథకంలో కూడా ధళితులను మోసం చేసిందని విమర్శించారు. దళిత బంధు ధకంపై విచారణ జరిపి దళితులనుండి దండుకున్న డబ్బులు దళితులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌టిపి నాయకులు చింతకుంట్ల పరమేష్, మేకల నాగన్న, పేరా యాదగిరి, రాములు, శేఖర్, రాము, సురేందర్, వెంకన్న, సాంబయ్య, సైదులు, నర్సయ్య మగ్బుల్, మల్లేష్‌తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగులు అందజేత



**తిరుమలగిరి జనవరి 26 (ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ సభ్యులు సుధాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చిరువ్యాపారులు, చెప్పులు కుట్టే, కొబ్బరి బోండాలు,పండ్లు విక్రయించే వారికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు అందజేశారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రగౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్ , లయన్స్‌క్లబ్ సభ్యులు డాక్టర్ నాగానంద్, పదా మ్రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య,కృష్ణమాచారి,వెంకటరెడ్డి, సుందర్, సూర్యం, భాస్కర్, గణేష్, పూర్ణచందర్, గిరిగౌడ్, సంతోష్‌కుమార్ రవీందర్, రంజిత్, రాము, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవంలో
## బహుమతుల ప్రదానం




**నేరేడుచర్లటౌన్ జనవరి 26(ప్రభాతవార్త**

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలో పలు విద్యాసంస్థలలో క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, 4వ వార్డులో కౌన్సిలర్ షేక్ బాషాలు సొంత ఖర్చులతో విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్లు కొదమగుండ్ల సరిత, బచ్చలకూరి ప్రకాశ్, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్, బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్, వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి , ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మిని తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎస్ఐగా
## నవీన్‌కుమార్



**నేరేడుచర్లటౌన్ జనవరి 26 (ప్రభాతవార్త**

ఉత్తమ ఎస్ఐగా నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ ఎంపికయ్యారు. కేసుల పరిశోధనలో చూపిన ప్రతిభకు, లాఅండ్ ఆర్డర్‌లో నైపుణ్యం ప్రదర్శించినందుకు ఆయన ఉత్తమ ఎస్ఐగా ఎంపిక కాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో జరిగిన కార్యక్రమంలో అవార్డునందుకున్నారు. ఉత్తమ ఎస్ఐగాఎంపికైన ఎస్ఐ నవీన్‌కుమార్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది, పలువురు స్థానికులు అభినందనలు తెలిపారు.

## చిలుకూరు నూతన
## ప్రెస్‌క్లబ్ ఎన్నిక

**చిలుకూరు జనవరి 26 ప్రభాతవార్త**

చిలుకూరు మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని గురువారం ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారుడు దొడ్డా సురేష్‌బాబు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడుగా మల్లం వెంకటేశ్వర్లు(ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షులుగా కాంపాటి గురవయ్య (వార్త), ప్రధాన కార్యదర్శిగా సిద్దెల శ్రీను (మనతెలంగాణ)తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వీరి ఎన్నిక పట్ల ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్‌పిటిసి సునిత నాగేంద్రబాబు, తహసిల్దార్ జ్ఞానేశ్వరి, ఎంపిడివో వీరయ్య, వివిధ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవం మనకు గొప్ప పండుగ : ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త జనవరి 26:** గణతంత్ర దినోత్సవం మనకు గొప్ప జాతీయ పండుగ అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కనీస వసతులు లేని మారుమూల గ్రామాల్లోని బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, పేదలు గొప్ప స్థాణాల్లోకి రాగలుగుతున్నారంటే రాజ్యాంగమే దానికి కారణమన్నారు. అదే విధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్అర్వో మంగా, సీఐ కార్యాలయంలో సీఐ గాంధీనాయక్, పోలీస్ స్టేషన్లఓ ఎస్.ఐ. క్రాంతికుమార్, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకన్న, సురభి రాంబాబు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, రావుల లింగయ్య, బందలి సైదులు, శ్రీను, దుర్గారావు, నరేందర్, వడ్డే సతీష్‌రెడ్డి, చాపల లింగయ్య, షకీల్, జానకిరాములు, గడ్డం రమణ, కళ్యాణి, సైదులు



తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ కార్యాలయంలో:**

హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు కోఅప్షన్ సభ్యులు , అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో:**

అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పాత ఐటీఐ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రడెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, గౌని రాజారమేష్‌యాదవ్, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, మొహినుద్దీన్, నెర్మటి వెంకట్‌రెడ్డి, నామని సుధాకర్, నకిరేకంటి సైదులు, వర్కాల మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, మల్లీఖార్జున్‌ఎడ్డి, హనుమంతరావుప, మేకల వెంకటేశ్వర్లు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో:**

హాలియాలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చలకుర్తి జవహర్ నవోదయ పాఠశాల సీనియర్ అధ్యాపకులు కుల్దీప్‌సింగ్ రాథోడ్ హాజరై పాఠశాలలో నిర్వహించిన ఎలక్షన్స్ లో గెలుపొందిన విద్యార్థులచే ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, అలుగుల వెంకట్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో:**

అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో హాలియా ప్రధాన సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వీరమళ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు కొత్తమాసు శ్రీనివాస్; చీదళ్ల లింగయ్య, చిత్తనూరి జనార్ధన్, పాంపాటి శ్రీనివాస్, బూరుగు యాదయ్య, ఊరే వేణు, చిట్టిపోలే వెంకటేశ్వర్లు, ప్రసాద్, కరుణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కోసం నిరంతర కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

**చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం తాము నిరంతరం పాటుపడుతున్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పట్టణంలోని పైలాన్ పార్కును సందర్శించారు. పార్కులో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. అనంతరం లింగోజిగూడెంలోని మెట్ల బావిని సందర్శించారు. బావి ఆధునీకరణ కోసం సమీక్షించారు. తాళ్లసింగారంకు చెందిన బత్తుల నాగమణికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.20 వేలు, బొంగు నరేష్‌కు రూ.40 వేలు, బొంగు సురేష్‌కు రూ.30 వేల చెక్కులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులున్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి అజరామరం

## ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్

**దేవరకొండ, జనవరి 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి అజరామరమని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అద్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. గురువారం 74వ గణతంత్ర దినత్సోవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన జరుగుతుందన్నారు. భారత రాజ్యాగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్య కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక



సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపు కుంటారని అన్నారు. ప్రజలే స్వయం పాలకులై తమ ప్రభుత్వాలను నిర్దేశించుకునే సర్వసత్తాక సార్వభౌమాదికారం భారత దేశ ప్రదాన లక్షణమని అన్నారు. బారతదేశంలో నూతనంగా అవతరించిన తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగం అందించిన ఫెడరల్ స్ఫూర్తిని ఆది నుంచి ప్రదర్శిస్తోందని రవీంద్రకుమార్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జడ్పీటీసీ మారు పాకుల అరుణసురేష్, డీఎస్పీ నాగేశ్వర రావు, రైతుబంధు అద్యక్షులు సిరందాసు కృష్ణయ్య, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ చైర్మన్ రహాత్ అలీ, బీఆర్ఎస్ మండల పట్టణ అద్యక్షులు టీవీఎన్‌రెడ్డి, మున్సి పల్ కమిషనర్ వెంక టయ్య, సీఐ శ్రీనివాస్, పున్న వెంకటేశ్వర్లు, వాడిత్య దేవేందర్, పోన్నబోయిన సైదులు, మూడవత్ జయప్రకాష్, మహమ్మద్ రైస్, తస్కిన్ సుల్తానా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, చిత్రం ప్రదీప్, ఇలియస్ పటేల్, బోయపల్లి రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కోదాడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్ కార్యా లయం, మహిళా మండలి, మార్కెట్ కార్యా లయం, మున్సిపాలిటీ, ఆర్డీవో, గాంధీ పారు ్క, గ్రంధాలయం, సొసైటీ, పబ్లిక్ క్లబ్ పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు 74వ గణత ంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొం దించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సుదినం గణతంత్ర దినోత్సవమని ఆయన అన్నారు. స్వతంత్ర



ఫలాలు అందరికి అందా లని మహనీయులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తు చేశారు. దళితులు, బడుగు బలహీనవర్గాలకు రిజర్వేషన్ కల్పిం చిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధి కారులు, పార్టీ నాయకులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పేటలో గణతంత్ర దినోత్సవం

## జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

**సూర్యాపేట, జనవరి 26, ప్రభాతవార్త:**



గురువారం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ యస్. మోహన్‌రావులతో కలసి పాల్గొన్నారు. అనంతరం ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్గొండ జిల్లా :

యాదగిరి గుట్ట, యాదాద్రి, భువనగిరి, భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, భువనగిరి క్రైం

సంప్రదించాల్సిన చిరునామా

జె వెంకటరత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364